

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



మహిళలకు
సిడాప్ ఉపాధి

6



2



2

జేపీ నడ్డా నివాసంలో సమావేశమైన ఎన్డీయే భాగస్వామ్య, మిత్రపక్ష నేతలు

## దండిగా నిధులివ్వండి!

ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో ఏపీ సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా సమావేశమయ్యారు. గంటకుపైగా సాగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను వివరించిన సీఎం....పోలవరం, అమరావతికి సాయంపై ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేక సాయం అందించి ఆదుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రధానికి అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. జనవరిలో ప్రధాని రాష్ట్ర పర్యటనపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రులు అమిత్ షా, జెపీ నడ్డా, అశ్వనీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.

# మరింత సమన్వయంతో..

- నడ్డా నివాసంలో ఎన్డీయే నేతల సమావేశం
- హాజరైన అమిత్ షా, చంద్రబాబు, కుమారస్వామి
- వివిధ అంశాలపై లోతైన సమాలోచనలు

ఎన్డీయే ముఖ్యనేతలు బుధవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి.



## వాజ్‌పేయికి ఘన నివాళి

- 'సదైవ్ అటల్' వద్ద రాష్ట్రపతి, ప్రధాని నివాళి
- జాతి గర్వించదగిన నేత వాజ్‌పేయి: చంద్రబాబు

3

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంలో దేశంలోని మేధావులు కొన్ని ప్రమాణాలను తీసుకొని.. కాంగ్రెస్, లెఫ్ట్, కుటుంబ, సంకీర్ణ పార్టీల పాలనలో ఏంపనులు జరిగాయి..? భాజపా ఉన్నచోట్ల అభివృద్ధి ఎలా జరిగిందో విశ్లేషించాలి. మా పార్టీ ప్రజల కోసం కట్టుబడి ఉంది. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు ఎంతవరకు చేరాయి అన్నదే ప్రామాణికం. కాంగ్రెస్ సర్కారు కేవలం అభివృద్ధి ప్రకటనల హడావుడికే పరిమితమయ్యేది. ఆ పథకాల ఫలాలు ప్రజలకు చేరేవి కావు.

-ప్రధాని నరేంద మోదీ

(అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా తపాల బిళ్ల, రూ.100 నాణాన్ని ప్రధాని మోదీ విడుదల చేశారు)



## కెన్-బెత్వా ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ

13

## 'సహకార' ప్రణాళిక సిద్ధం

- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి

5

## బీసీల ద్రోహి.. జగన్‌రెడ్డి

- బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖామంత్రి సవిత

6

## దటీజ్.. చంద్రబాబు

- బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారు: గురుమూర్తి

7

## ఇక మోడల్ ఎడ్యుకేషన్!

- ప్రైవేటుకు దీటుగా ఏపీ బ్రాండ్ విద్య
- పాఠశాల విద్యలో భారీ సంస్కరణలకు శ్రీకారం
- విద్యాసంవత్సరం ప్రారంభంనాటికి 16,437 టీచర్ పోస్టుల భర్తీ
- మౌలిక సదుపాయాల కల్పనకూ కృషి
- జనవరి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- వ్యవస్థ ప్రక్షాళనకు లోకేష్ ప్రణాళిక



4

చైతన్యరథం

# దండిగా నిధులివ్వండి...

- ప్రధాని మోదీతో భేటీలో సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యమివ్వాలని వినతి
- పోలవరం, అమరావతికి సాయంపై ధన్యవాదాలు
- స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ అందజేత
- జనవరిలో ప్రధాని రాష్ట్ర పర్యటనపైనా చర్చ





ఢిల్లీ: సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం ప్రధాని మోదీతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, రాజధాని పనులు తదితర అంశాలను వివరించిన ఆయన పనులు వేగంగా సాగేందుకు ప్రత్యేక సాయం అందించాలని కోరారు. 45 నిమిషాల పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఆర్థిక అంశాలు, సమస్యలు వంటి అంశాలపై చర్చించారు. పోలవరం, అమరావతి పనులు మళ్లీ ప్రారంభించిన విషయాన్ని మోదీకి వివరించారు. పనులు వేగంగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఏపీకి కీలకమైన రెండు ప్రాజెక్టులు గాడిన పెట్టడానికి ఆర్థిక సాయం చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. 94 కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి గత ప్రభుత్వం నిధులు దారి మళ్లించిన విషయాన్ని...దానివల్ల జరిగిన నష్టాన్ని వివరించారు. వీటిలో 74 పథకాలను తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ప్రధానికి వివరించిన చంద్రబాబు ఆ ప్రాజెక్టుకు అవసరమైన ముడి ఖనిజం సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. దీంతో పాటు ఈ సంస్థ ఏర్పాటుకు వివిధ శాఖలకు సంబంధించి అనుమతులు త్వరితగతిన వచ్చేలా చూడాలని విన్నవించారు. సాంకేతిక ఇబ్బందులు తొలగితే ప్రాజెక్టు వేగంగా పట్టాలు ఎక్కుతుందని అందుకు సహకరించాలని కోరారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని వివరిస్తూ ఐదేళ్లకు రావాల్సిన రెవెన్యూ డెఫిషిట్ గ్రాంట్‌ను మూడేళ్ల లోనే వాడేసిందని తెలిపారు. స్పెషల్ అసిస్టెన్స్ ద్వారా రాష్ట్రానికి ఆర్థిక సాయం చేయాలని విన్నవించారు.

### స్వర్ణాంధ్ర విజన్ సాకారానికి సాయమందించాలి

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను ప్రధానికి అందజేశారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా తమ వంతుగా రాష్ట్రం నిర్దేశించుకున్న లక్ష్యాలను, వాటిని చేరుకు నేందుకు సిద్ధం చేసిన ప్రణాళికలను వివరించారు. స్వర్ణాంధ్ర విజన్‌సాకారం చేసేందుకు కేంద్రప్రభుత్వం నుంచి అన్నిరకాలుగా సాయంఅందించాలని కోరారు. వచ్చేనెలలో ప్రధాని చేతులమీదుగా రాష్ట్రంలో భారీగా తలపెట్టిన శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపే ప్రాజెక్టులపై చర్చించారు.అంతకు ముందు మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి శత జయంతిలో పాల్గొని నివాళులర్పించారు.అనంతరంబీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా నివాసంలో జరిగిన ఎన్డీయే పక్షాల సమావే శంలో పాల్గొన్నారు. అనంతరం కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామిని కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసే విషయంపై చర్చించారు. ఆ తర్వాత కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. విశాఖ రైల్వేజోన్ పనుల శంకుస్థాపన, రాష్ట్రంలో చేపట్టిన..చేపట్టనున్న రైల్వే ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసే అంశంపై చర్చించారు. అమరావతికి కొత్త రైల్వేలైన్ మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలి పారు. అనంతరం కేంద్రమంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, వాటిని గాడిన పెట్టేందుకు తీసుకుంటు న్న చర్యలను వివరించారు. వివిధశాఖలకు సంబంధించి కేంద్ర నిధుల విడుదల తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక సాయం చేయాలని కేంద్ర మంత్రులను కోరారు. ఈ భేటీల్లో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, ఇతర ఎంపీలు పాల్గొన్నారు.

# మరింత సమన్వయంతో...



- నడ్డా నివాసంలో ఎన్డీయే విస్తృత సమావేశం
- హాజరైన అమిత్ షా, చంద్రబాబు, కుమారస్వామి
- సుపరిపాలన అంశంపై నేతల సమాలోచనలు
- జమిలికి సంబంధించి జేపీసీపైనా చర్చ

ఢిల్లీ: దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి నేపథ్యంలో ఎన్డీయే నేతలు ఢిల్లీలో భేటీ అయ్యారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జీతన్ రామ్ మాంఝి, ఆర్ఎల్ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌదరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### మరింత సమన్వయంతో ముందుకి...

పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈమేరకు ఢిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్యనేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు.

అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్లో రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్లు తెలిసింది. వాజపేయి శతజయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్లు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించు కోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్లు సమావేశం అనంతరం తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు.

### కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీ..

ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాలపాటు ఈసమావేశం జరిగింది. తర్వాత నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమార స్వామి.. సీఎం చంద్రబాబును కలిశారు.విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది.



# వాజ్‌పేయికి ఘన నివాళి

**'సదైవ్ అటల్' వద్ద రాష్ట్రపతి, ప్రధాని నివాళి ◆ జాతి గర్వించదగిన నేత వాజ్‌పేయి: చంద్రబాబు**





ఢిల్లీ: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ఢిల్లీలోని 'సదైవ్ అటల్' వద్ద ప్రముఖులు నివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధనఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, ఏపీ సీఎం చంద్రబాబు, పలువురు ఎంపీలు వాజపేయికి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా.. 'భారతజాతి గర్వించదగిన నేత, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నాను. దేశగతిని మార్చిన వాజ్‌పేయి దూరదృష్టి కారణంగానే నేడు మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నది. సగర్వంగా తలెత్తుకు నిలబడుతున్నది. 'నేషన్ ఫస్ట్' అని ఎప్పుడూ భావించే ఆయనతో కలిసి పనిచేసిన అనుభూతి నాకు చిరకాలం గుర్తుండిపోతుంది. దేశంగురించి ఆయన ఆలోచించే తీరు విలక్షణమైనది. దానికి ఆధునికత, సాంకేతికత జోడించాలని సూచించినప్పుడు, సంస్కరణల గురించి ప్రతిపాదనలు చేసినప్పుడు ఆయన స్పందించిన తీరు నేను ఎన్నటికీ మరచిపోలేను. రాజనీతిజ్ఞులు, ప్రాతఃస్మరణీయులు భారతదేశ ముద్దుబిడ్డ అటల్‌జీకి ఘన నివాళి అర్పిస్తున్నాన' అని ఎక్స్ పోస్టులో చంద్రబాబు పేర్కొన్నారు.

### వాజపేయికి ఘన నివాళి: లోకేష్

మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ఆ మహనీయునికి రాష్ట్ర ఐటీ, విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు పెడుతూ.. 'దేశప్రగతి కోసం నిరంతరం తపించిన వ్యక్తి వాజ్‌పేయి. తన నాయకత్వంతో నవ భారత నిర్మాణానికి బాటలు వేశారు. ఐటీ, టెలికాం, కమ్యూనికేషన్ రంగాల్లో దేశం గొప్ప పురోగతి సాధించేందుకు విశేషంగా కృషిచేశారు. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశ రూపురేఖలు మార్చారు.

ఆయన దూరదృష్టితో దేశం వికసిత భారత్ దిశగా ముందడుగు వేస్తోంది. పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటారు. రాజకీయాల్లో గొప్ప విలువలు నెలకొల్పారు. వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ఆయన ఆశయసాధనకు పునరంకితమవుదాం. అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి' అని పేర్కొన్నారు.

# ఆ మైత్రి.. అనిర్వచనీయం!

'దేశగతిని మార్చిన వాజ్‌పేయి దూరదృష్టి కారణంగానే నేడు మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నది. సగర్వంగా తలెత్తుకు నిలబడుతున్నది. 'నేషన్ ఫస్ట్' అని ఎప్పుడూ భావించే ఆయనతో కలిసి పనిచేసిన అనుభూతి నాకు చిరకాలం గుర్తుండిపోతుంది. దేశంగురించి ఆయన ఆలోచించే తీరు విలక్షణమైనది. దానికి ఆధునికత, సాంకేతికత జోడించాలని సూచించినప్పుడు, సంస్కరణల గురించి ప్రతిపాదనలు చేసినప్పుడు ఆయన స్పందించిన తీరు నేను ఎన్నటికీ మరచిపోలేను.'

–ఇదీ అటల్‌జీ శతజయంతి రోజున చంద్రబాబు గుండెల్లోతుల్లోంచి వచ్చిన మాటలు. చంద్రబాబు మాటల్లోని ఆర్ద్రత వెనుక అభిమానం, ఆత్మీయత ఈనాటిది కాదు. అటల్‌జీతో అనుబంధం ఏళ్లనాటిది. ఇరువురిమధ్య అనుబంధం భారత రాజకీయాల్లో చారిత్రాత్మకమే. ఇది కేవలం రాజకీయ మైత్రి కాదు. ఒకరి అభివృద్ధికి మరొకరి ప్రోత్సాహం.. దానికి మించిన స్నేహబంధం. చరిత్ర పుటల్లో శాశ్వత ముద్రవేసుకున్న వారి అనుబంధాన్ని ఒక్కసారి తడిమిచూస్తే..




వాజపేయి నేతృత్వంలోని ఎన్డీయేలో చంద్రబాబు ముఖ్యపాత్ర పోషించారు. 1998లో అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిటారుగా నిలబడటం వెనుక కనిపించని అతీంద్రియ శక్తే చంద్రబాబు. వాజపేయి ప్రభుత్వాన్ని కొన్నేళ్లపాటు స్థిరంగా నిలబెట్టడంలో చంద్రబాబు తన రాజకీయ అనుభవాన్ని రంగరించారు. ఒకరికొకరు అన్నట్టు సాగిన స్నేహబంధంలో –ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి వాజపేయి చోదకశక్తిగా నిలిచారు. హైదరాబాదును సైబర్ సిటీగా తీర్చిదిద్దడంలో ప్రధానిగా వాజపేయి మద్దతు చిన్నదేం కాదు. హైదరాబాదును ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న చంద్రబాబు సంకల్పానికి వెన్నుముకగా నిలిచింది వాజపేయే. కేంద్రంనుంచి పూర్తి మద్దతు అందించారనే చెప్పాలి. అదేవిధంగా సంస్కరణల విషయంలో.. ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహించడం, విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం వంటి చంద్రబాబు విధానాలకు వాజపేయి కేంద్రం నుండి పూర్తి మద్దతు అందించారు.

***స్వర్ణ చతుర్భుజి రూపకర్త:*** వాజపేయి ప్రతిష్టాత్మకమైన స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్ట్ ద్వారా దేశంలో రోడ్డు నెట్‌వర్క్ విస్తరించగా, ఆంధ్రప్రదేశ్‌లో కీలక మార్గాలకు ప్రాధాన్యం లభించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో రవాణా వ్యవస్థ పటిష్టమై, వాణిజ్యాన్ని వేగవంతం చేసింది.

***ఆర్థిక సంస్కరణలు, ఐటీ విప్లవం:*** వాజపేయి ఆర్థిక విధానాలు, చంద్రబాబు సాంకేతిక విజన్ దేశంలో ఐటీ విప్లవానికి బాటలు వేశాయి. హైదరాబాదులో సైబర్ టవర్స్ నిర్మాణం, ఐటీ పార్కుల ఏర్పాటుకు వాజపేయి ప్రభుత్వం లబ్ధి చేకూర్చింది.

***నాయకత్వం – ప్రత్యక్ష సంబంధం:*** చంద్రబాబును వాజపేయి కేవలం మిత్రుడిగాకాకుండా, ప్రజ్ఞాశాలి, అభివృద్ధిశిల్పిగా గుర్తించారు. చంద్రబాబు శ్రమ, అభివృద్ధి కోసం పడే తపనను వాజపేయి ఎన్నోసార్లు ప్రశంసించారు.

***రాజకీయ గౌరవం:*** వాజపేయి మరణం తర్వాత చంద్రబాబు.. వాజపేయిని "విశిష్ట నాయకుడు"గా, దేశానికి సేవచేసిన గొప్ప నాయకుడిగా కొనియాడారు. వారి బంధం రాజకీయ స్వార్థాలకు అతీతంగా, దేశాభివృద్ధి కోసం బాటలు వేసాయి.

**వాజపేయి–చంద్రబాబు జంట**
**– చరిత్రలో కీలకంగా నిలిచే అంశాలు**

1. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్ట్ ద్వారా మౌలిక సదుపాయాల బలోపేతం.
2. హైదరాబాదును ఐటీ రంగంలో ముందుకు నడిపించడం.
3. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటీకరణకు మద్దతు.
4. రాజకీయ స్థిరత్వానికి ఎన్డీయేలో కీలక పాత్ర.

వాజపేయి నాయకత్వం, చంద్రబాబు దూరదృష్టి మేళవింపుతో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. ఉన్నత శిఖరాలకు చేరింది. ఈ ఇద్దరు నాయకులు రాజనీతికి మరియు అభివృద్ధికి అంకితమై కొనసాగించిన స్నేహబంధం దేశానికి ఎంతో మేలు చేసింది.

# ఇక ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్

- ప్రైవేటుకు దీటుగా సర్కారు బడులు
- పాఠశాల విద్యలో సంస్కరణలు
- విద్యాసంవత్సరం ప్రారంభంనాటికి 16,437 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు
- మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- జనవరి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- విద్యావ్యవస్థను తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్ చర్యలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్ది ఆంధ్రామోడల్ ఎడ్యుకేషన్‌గా ముద్ర వేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా చర్యలు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డిఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేయగా, వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి నియామకాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. మెగా డీఎస్సీలో ఎక్కువమంది నిరుద్యోగ టీచర్లకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్‌ను పారదర్శకంగా నిర్వహించారు. అత్యంత పకడ్బందీగా నిర్వహించిన టెట్‌లో 1,87,256 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. గత ప్రభుత్వం అనాలోచితంగా విడుదల చేసిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గొడ్డలిపోటులాంటి 117 జీవోను రద్దుచేసి, కొత్త డ్రాఫ్ట్ మోడల్‌ను సిద్ధం చేశారు. కొత్తపోస్టుల భర్తీ పూర్తయ్యే లోగా విద్యాబోధనకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 9,197 ఉపాధ్యాయ స్థానాలను సర్దుబాటు ద్వారా భర్తీ చేశారు. ప్రభుత్వస్కూళ్లను రాజకీయాలకు అతీతంగా సిఎంతో సహా ఎటువంటి రాజకీయనేతల ఫోటోలు లేకుండా అకడమిక్ క్యాలెండర్ రూపొందించారు. విద్యాశాఖకు సంబంధించిన వివిధ పథకాలకు రాజకీయాలకు సంబంధం లేని స్ఫూర్తి ప్రదాతల పేర్లు పెట్టారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడమేగాక దేశంలోనే తొలిసారిగా 45 వేల ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 7వ తేదీన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణంలో నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు సలహాలతో విద్యార్థుల్లో విద్యతోపాటు నైతిక విలువలను పెంపొందించేలా పాఠ్యాంశాలు రూపొందించేందుకు చర్యలు చేపట్టారు. రానున్న అయిదేళ్లలో ఆంధ్రామోడల్ విద్యావ్యవస్థను తయారుచేసేందుకు గత ఆరునెలలుగా మంత్రి లోకేష్ చేపట్టిన ప్రణాళికాబద్ధమైన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి.

### పాఠ్యాంశాల్లో మార్పులకు చర్యలు

మారుతున్న కాలానికి అనుగుణంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ -2020, నిపుణ్ భారత్‌కు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు, పాఠ్య ప్రణాళికలో మార్పులకు కసరత్తు ప్రారంభించారు. విద్యా సంస్కరణల్లో యునిసెఫ్ తోపాటు ప్రథమ్, జె-పాల్, మది, లీడర్ షిప్ ఈక్విటీ (ఎల్ఎఫ్ఇ) వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ఉత్తమ బోధనా పద్ధతులకు శ్రీకారం చుట్టారు. బడి బయట ఉన్న 84,640 మంది విద్యార్థులకు నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్లు, సీజనల్ హాస్టల్స్ ద్వారా మెయిన్ స్ట్రీమ్‌లోకి తెచ్చారు. ప్రతి బిడ్డను సమర్థవంతంగా ట్రాక్ చేయడానికి ఫ్యామిలీ వెల్ఫేర్, పాఠశాల విద్యా విభాగాల నుండి డేటాబేస్‌లను క్రోడీకరించేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఐఐటీ మద్రాస్‌తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నారు. కేజీబీవీల్లో 342 మంది బోధన, 991 మంది బోధనేతర సిబ్బందిని నియమించారు. కెరీర్ ప్లానింగ్, మానసిక ఎదుగుదల, సంఘర్షణల పరిష్కారంలో విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి 255 మంది కెరీర్, మానసిక ఆరోగ్య సలహాదారులను నియమించారు. విద్యార్థుల్లో డిజిటల్ సౌలభ్యాన్ని పెంపొందించడం, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమగ్ర క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించారు. ఏపీ ప్రభుత్వం చేసిన కృషిని కేంద్రం గుర్తించింది. వికలాంగుల హక్కుల చట్టం అమలులో ఉత్తమ రాష్ట్రంగా నిలిపినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సర్వశిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి శ్రీనివాసరావు ఇటీవల ఢిల్లీలో జాతీయ అవార్డును అందుకున్నారు.

### అకడమిక్, మౌలిక సదుపాయాలకు స్టార్ రేటింగ్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 44 వేల పైచిలుకు పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ప్రతిభ ఆధారంగా అకడమిక్ స్టార్ రేటింగ్, తరగతి గదుల్లో మౌలిక వసతులు, టాయ్ లెట్లు, తాగునీటి సౌకర్యం వంటి 18 అంశాల ప్రాతిపదికన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టార్ రేటింగ్ ఇచ్చారు. ఆయా పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న రేటింగ్ మెరుగుదలకు రూట్ మ్యాప్ నిర్దేశించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో టీచ్ టూల్ ఉపయోగించి ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను అంచనావేసి బోధనా పద్ధతుల మెరుగుదలకు చర్యలు చేపట్టారు. ప్రధానోపాధ్యాయుల స్వీయ అవగాహన, స్వీయ నిర్వహణ, కమ్యూనికేషన్, సమస్యల పరిష్కారంతో సహా కీలక నాయకత్వ సామర్థ్యాల్లో శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించేందుకు ఆయా ప్రాంతాల్లోని అభిరుచులకు తగ్గట్లుగా మెనూ మార్పు చేశారు. జనవరి నుంచి కేజీబీవీ స్కూళ్లలో డైట్ ఛార్జీలనురూ. 1,400 నుండి రూ.1,600కి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. మెగా పేరెంట్, టీచర్ సమావేశాల సందర్భంగా, విద్యార్థుల పనితీరుతో పాటు పాఠ్యాంశాలు, పాఠ్యేతర కార్యకలాపాలలో వారు సాధించిన విజయాలను పొందుపరుస్తూ హెూలిస్టిక్ రిపోర్ట్ కార్డులు తల్లిదండ్రులకు అందజేశారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా స్క్రీనింగ్ చేసిన విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్‌లను వివరించే హెల్త్ కార్డులను కూడా అందజేశారు.

### ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం గత ఆరునెలల్లో ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఆయా కళాశాలల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొడిగించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ళు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ఉన్నత పాఠశాల ప్లస్‌లను కవర్ చేస్తూ 2024-25 విద్యా సంవత్సరంలో 2 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, స్కూల్ బ్యాగ్‌లు ఉచితంగా అందజేశారు. ఆర్జేడీల పర్యవేక్షణలో జిల్లా, ప్రాంతీయ స్థాయిల్లో అకడమిక్ గైడెన్స్, మానిటరింగ్ సెల్‌లు ఏర్పాటు చేశారు. 11, 12వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ పరీక్షల కోసం కేంద్రీకృత ప్రశ్నపత్రాల తయారీ విధానాన్ని ప్రవేశపెట్టారు. వచ్చే జనవరి, ఫిబ్రవరి నెలల్లో నిర్వహించే రెండు ప్రీ-ఫైనల్ పరీక్షలు కూడా ఇదే విధానంలో నిర్వహిస్తారు. వెనుకబడిన విద్యార్థుల ప్రాక్టీస్ కోసం విద్యార్థులందరికీ క్వశ్చన్ బ్యాంకులను అందజేశారు. ఉత్తీర్ణత శాతం మెరుగుదలకు ప్రతి 10, 15 మంది విద్యార్థులను టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌తో అనుసంధానం చేస్తూ అన్ని జూనియర్ కళాశాలల్లో మెంటార్ షిప్ ప్రోగ్రామ్ అమలు చేస్తున్నారు. ఇంటర్ చదివే విద్యార్థుల కోసం రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జనవరి నుంచి మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని నిర్ణయించారు.

### వచ్చే ఆరునెలలకు రూట్ మ్యాప్!

ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రమాణాలు మెరుగుపర్చేందుకు రానున్న ఆరునెలల్లో చేపట్టాల్సిన చర్యలపై రూట్‌మ్యాప్ రూపొందించారు. స్కూళ్లవారీగా ఆయా పాఠశాలల వాస్తవిక స్థితిని తెలుసుకునేందుకు "ఒక పాఠశాల-ఒక యాప్" పేరుతో సమగ్ర డాష్‌బోర్డ్ సిద్ధమవుతోంది. రాష్ట్రస్థాయి సైన్స్ ఎక్స్‌పో, జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నేతృత్వంలో స్పోర్ట్స్, గేమ్స్ మీట్ నిర్వహించాలని నిర్ణయించారు. విద్యాసంవత్సరం చివరి పని రోజున మరోమారు మెగా పీటీఎం నిర్వహించి విద్యాప్రమాణాల మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించాలని నిర్ణయించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం రోజే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద 1 నుండి 12 తరగతులకు కొత్త యూనిఫారాలు, బ్యాగ్‌లను అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు ఇంటర్ విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్, మాన్యువల్, నోట్‌బుక్‌లు, రికార్డులను అందజేయాలని నిర్ణయించారు. స్టార్ రేటింగ్‌ను మెరుగుపరచడానికి పాఠశాల వారీగా ప్రణాళికలు రూపొందించారు. 2025-26 విద్యా సంవత్సరం నుండి 1 నుండి 12 తరగతుల పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తేవాలని నిర్ణయించారు. ఐఐటీ మద్రాస్‌తో కలిసి విద్యా శక్తి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు చేపట్టారు. పాఠశాల నిర్వహణ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రధానోపాధ్యాయుల కోసం ఆన్‌లైన్ నాయకత్వ కోర్సులను నిర్వహించాలని నిర్ణయించారు. అకడమిక్ క్యాలెండర్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మెరుగుదల, ఫిజికల్, వర్చువల్ విద్యను ఏకీకృతం చేయడం ద్వారా మెరుగైన బోధన విధానాలను అమలు చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాల పెంపుదలకు ఫిజికల్ ఎడ్యుకేషన్‌పై దృష్టిసారించారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్‌కిట్లు అందజేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హైస్కూళ్ళలో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి ఇంటర్మీడియట్ బోర్డ్ సర్టిఫికేషన్‌తో పాటు నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్, నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సహకారంతో 11,12వ తరగతుల వృత్తి విద్యార్థులకు డ్యుయల్ ధృవీకరణ పత్రాలను అందజేసేలా కసరత్తు చేస్తున్నారు. అన్ని ముఖ్యమైన అకడమిక్ అప్‌డేట్‌లు, సమాచారాన్ని అందజేసేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో గ్రూపులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి నూరుశాతం అపార్ ఐడీ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. ప్రైవేటు విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు గత ఆరునెలలుగా మంత్రి లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి.

## క్రీస్తు బోధనలు ఆదర్శంకావాలి: లోకేష్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రజలకు ఐటీ, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు ప్రకటించారు. 'ఎల్లలులేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమ కలిగి ఉండటం, ప్రజలతో సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్. లోక రక్షకుడు, కరుణామయుడు అయిన క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికీ మార్గదర్శకం. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశం. ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చుని ఆచరించి చూపారు. ఏసుక్రీస్తు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి' అని పిలుపునిచ్చారు.

## జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్‌లో ఏపీ క్రీడాకారుల ప్రతిభ

**శాప్ చైర్మన్ రవినాయుడు అభినందనలు**

విజయవాడ(చైతన్యరథం): జమ్మూలో ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరిగిన 37వ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సబ్ జూనియర్స్ విభాగంలో ద్వితీయ, తృతీయ స్థానాలను ఏపీ కైవసం చేసుకుంది. రెండో స్థానంలో బాలికల జట్టు, మూడో స్థానంలో బాలుర జట్టు విజయం సాధించడంపై శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు అభినందనలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర ఖ్యాతిని పెంచడం సంతోషకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం, శాప్ నుంచి క్రీడాకారులకు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.



చైతన్యరథం

# రాష్ట్రంలో సహకార రంగ అభివృద్ధికి ప్రణాళిక

- పాడి పరిశ్రమ, మత్స్య సంపద వృద్ధికి చర్యలు
- అదనపు ఆదాయానికి ఫాడర్ ప్లస్ ఎఫ్‌పీవోలు
- నూతన సొసైటీలకు సౌకర్యాలు కల్పిస్తున్నాం
- పన్ను తగ్గింపుతో లాభాల బాటకు సుగమం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- తాడేపల్లిలో సహకారంతో సంవృద్ధి కార్యక్రమం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో సహకార రంగ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ, సహకార, పశు సంవర్థక, మార్కెటింగ్, పాడి పరిశ్ర మాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి పంచాయతీరాజ్ కార్యాలయంలో సహకారంతో సంవృద్ధి కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా 10,212 నూతన బహుళ ప్రయోజన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, మత్స్యకార సహకార సంఘాలను 2023 నుంచి నమోదు చేసి నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా బుధవారం సహకారంతో సంవృద్ధి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కార్యక్రమం జరిగింది.

అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పాడి పరిశ్రమ, మత్స్యసంపద వృద్ధికి సహకార వ్యవస్థతో బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 932 మహిళా డెయిరీ సహకార సంఘాల ద్వారా రోజుకు 1,60,000 లీటర్ల పాలు సేకరించి ఏజెన్సీలకు సరఫరా చేస్తున్నాయని పేర్కొన్నారు. తద్వారా 45,000 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమాభివృద్ధి, సహకార వ్యవస్థ ద్వారా కొత్తగా ఏర్పడిన సొసైటీలకు మద్దతుగా లాభదాయకమైన ధరను పొందడానికి పాల పరీక్ష యంత్రాలు, శీతలీకరణ సౌకర్యాలను కల్పిస్తుందని వివరించారు. అదేవిధంగా సొసైటీల సభ్యులకు సహకార సూత్రాలు, ఆచరణీయ మార్గాల్లో పాల వ్యాపారం నిర్వహణపై శిక్షణ, సామర్థ్య పెంపుదల దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పశుగ్రాసం పెంపకందారులు, పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు రాష్ట్రంలో ఫాడర్ ప్లస్ ఎఫ్‌పీవోలు ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. సహకార సంఘాలకు నగదు ఉపసంహరణ పరిమితిని సంవత్సరానికి రూ.కోటి నుంచి రూ.3 కోట్లకు పెంచినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పాల సేకరణలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉత్తమ పాడి రైతులకు, పాల సంఘాలు, మత్స్యకార సంఘాలకు ప్రశంసా పత్రాలు అందచేశారు. మత్స్య పరిశ్రమలో 2,400, ప్రాథమిక సహకార సంఘాలు 3 లక్షల మందికి చేదోడుగా నిలిచాయని పేర్కొంటూ ఈ సంఘ సభ్యులకు బోట్లు, వలలు,చేప పిల్లలు పంపిణీచేశారు. వారి ఆర్థికవృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సహ కార సంఘాలకు మేలు చేకూర్చే చర్యలు చేపట్టిందని, సహకార సంఘాలకు ఆదాయ పన్నును 30శాతం నుంచి 15 శాతానికి కుదించడం ద్వారా అధిక లాభాల బాటలో పయనించేందుకు మార్గం సుగమం అయిందని వెల్లడించారు.
ఈ కార్య క్రమంలో పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్.ఎమ్.నాయక్, డైరెక్టర్ దామోదర నాయుడు, మత్స్యశాఖ కమిషనర్ డోలా శంకర్,ఆప్కాబ్ సీజీఎమ్ వెంకటరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఖతార్‌లో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాలు



- పాల్గొన్న ఎమ్మెల్యేలు గంటా, అమిలినేని
- రాష్ట్ర ప్రగతిలో ప్రవాసులు ఎప్పుడూ భాగమే
- అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని ప్రశంసలు
- తారకరామం, మహాస్వాప్నికుడు పుస్తకాల ఆవిష్కరణ

అమరావతి(చైతన్యరథం): ఎన్ఆర్ఐ విభాగం ఖతార్ ఆధ్వర్యంలో అక్కడి టీడీపీ నేతలు ప్రత్యేక సమావేశంతో పాటు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ వెలువరించిన తారకరామం పుస్తకంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు జీవిత ప్రస్థానాన్ని తెలియజేస్తూ ప్రముఖ రచయిత విక్రమ్ పూల రచించిన మహాస్వాప్నికుడు అనే పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖతార్‌లో తెలుగువారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్రపంచ వేదికపై తెలుగు వారు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారంటే అందుకు ఎన్టీఆర్, చంద్రబాబే కారణమన్నారు. కష్టపడి చదువుకుని అవకాశాలను అందిపుచ్చుకుని నేడు ప్రపంచ వేదికపై తెలుగువారు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నూతన ఒరవడి ఏర్పడిందని, తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ చిరస్మరణీయుడిగా నిలిచిపోతారన్నారు. ఎన్టీఆర్ తెలుగు జాతికి ప్రపంచఖ్యాతి తీసుకువస్తే చంద్రబాబు తెలుగువారి ప్రతిభను ప్రపంచ నలుమూలలకు పరిచయం చేశారని పేర్కొన్నారు. ప్రపంచ పటంలో తెలుగు నేలకు ఒక గుర్తింపునిచ్చారని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు అందించారని అన్నారు.విద్యుత్, ఆర్థిక సంస్కరణలతో దేశానికే దిశానిర్దేశం చేశారని, చంద్రబాబు పాలన అంటే పరిశ్రమలు పరుగెత్తుకుంటూ వస్తాయన్నారు. సంపద సృష్టి అన్న దాన్ని పాలనలో ప్రవేశపెట్టిన మేధావి చంద్రబాబు అని కొనియాడారు. రాజకీయ అంతిమ లక్ష్యం ప్రజాసేవేనని, ప్రవాసులు ఇక్కడి నుంచి సైతం రాష్ట్రం గురించి ఆలోచించి పలు రంగాల్లో చేయూతనందిస్తున్నారని అన్నారు.
ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రవాసులు ఎప్పుడూ రాష్ట్ర ప్రగతిలో భాగమేనని ఆంధ్రప్రదేశ్ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎన్ఆర్ఐ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ,ఖతార్ టీడీపీ అధ్యక్షుడు జి.రమణయ్య,గల్ఫ్ కౌన్సిల్‌మెంబర్ ఎం.సత్య, వైస్ ప్రెసిడెంట్ ఎం.నరేష్,రవి పోనుగుమాటి, గోవర్థన్, విక్రమ్, రమేష్, రవీంద్ర, కవీంద్ర, అనిల్, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూరత్‌లో పర్యటించిన పట్టాభిరామ్ బృందం

- నగరంలో పారిశుధ్య నిర్వహణ పరిశీలన
- సూయజ్ నీటి శుద్ధి తీరు అద్భుతం
- కార్పొరేషన్ అధికారులకు ప్రశంసలు
- రాష్ట్రంలో ఆ విధానం అమలుకు చర్యలు



గుజరాత్(చైతన్యరథం): గత కొద్దిరోజులుగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పర్యటించి నగరాల్లో పారిశుధ్య నిర్వహణ విధానాలు తెలుసుకుంటున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఆయన బృందం బుధవారం గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ మహానగరంలో పర్యటించింది. అక్కడ పారిశుధ్య నిర్వహణకు అవలంభిస్తున్న విధి విధానాలను చూసిన స్వచ్ఛాంధ్ర సభ్యుల బృందం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఒకప్పు డు పారిశుధ్య లేమితో మురికి కూపంలా ఉండటమే కాకుండా ప్లేగు వ్యాధి కూడా విస్తరించిన సూరత్ మహానగరం ఇప్పుడు పరిశుభ్రతలో దేశంలోనే ఒక అగ్రగామి నగ రంగా రూపాంతరం చెందడానికి ముఖ్యకారణం తెలుగు వ్యక్తి ఐఏఎస్ అధికారి రామ చంద్రరావు ఇక్కడ మునిసిపల్ కమిషనర్‌గా ఉండటమేనని పట్టాభి తెలిపారు. ఒక నగరం అపరిశుభ్రత నుంచి బయటపడి స్వచ్ఛమైన నగరంలా మారడానికి కృషి చేసిన రామచంద్రరావు తెలుగువారవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే తమ పర్యటనలో భాగంగా అనేక ఆసక్తికరమైన విషయాలు గమనించడం జరిగిందని వెల్లడిం చారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌తో పాటు లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కూడా సూరత్ నగరంలో చాలా అద్భుతంగా చేస్తున్నారని ప్రశంసించారు. దాదాపుగా 2,285 కిలోమీట ర్ల సూయజ్ పైపులైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని 11 ఎస్‌టీపీపీల ద్వారా నగరంలో నుంచి వస్తున్న దాదాపు 1076 ఎంఎల్‌డీ డ్రైనేజ్ వాటర్ మొత్తాన్ని ట్రీట్ చేస్తున్నారని చెప్పారు. దానిని మరలా రెండోసారి టెరిషరీ ట్రీట్‌మెంట్ కూడా చేసి సూయజ్ వాటర్ ను డ్రింకింగ్ వాటర్ స్థాయికి మారుస్తున్నారని తెలిపారు. అలా నగరంలో నుంచి వస్తున్న డ్రెయినేజీ వాటర్‌లో దాదాపు 30 శాతం అనగా 370 ఎంఎల్‌డీ వాటర్‌ను చుట్టుపక్కల టెక్స్‌టైల్ పార్కులు, పరిశ్రమలకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. స్వయంగా ఈ ఎస్‌టీపీపీ ప్లాంట్స్, టెరిషరీ ప్లాంట్స్ ద్వారా మురికి నీటిని శుద్ధి చేసే విధానాన్ని అంతా పర్యవేక్షించడంతో పాటు ఆ శుద్ధి చేసిన నీటిని తనతో పాటు కార్పొరేషన్ సభ్యుల బృందం తాగారని వెల్లడించారు. చూడగానే ముక్కు మూసుకుని పక్కకి వెళ్లిపోయే మురుగునీటిని మార్చి తాగునీటి దశకు తీసుకురావడం నిజంగా గొప్ప విషయమైతే..అదే నీటిని పరిశ్రమలకు కూడా సరఫరా చేసి ఇప్పటివరకూ సూరత్ మునిసిపల్ కార్పొరేషన్ రూ.600 కోట్లు ఆర్జించి ఈ విధానాన్ని ఆదాయ వనరుగా కూడా మార్చుకోవడం చాలా పెద్ద విషయమని అభినందించారు. ఈ స్థాయి టెరిషరీ ప్లాంట్లు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఏర్పాటు చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గతంలో సింగపూర్‌లో సూయజ్ వాటర్‌ను తాగునీటిగా మారుస్తున్న విషయం గురించి విన్నామని, కానీ సూరత్‌లో కళ్లారా చూశామని చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో జనసాంద్రత ఎక్కువ కలిగిన తిరుపతి, రాజమండ్రి, విశాఖపట్టణం, విజయవాడ, నెల్లూరు, కర్నూలు వంటి అనేక మహా నగరా ల్లో పెద్దఎత్తున డ్రైనేజీల ద్వారా వస్తున్న మురుగునీటిని అక్కడ ఉన్న ఎస్టీపీపీలను ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఆధునికీకరించి సూయజ్ వాటర్‌ను డ్రింకింగ్ వాటర్ స్థాయికి మార్చి పరిశ్రమల అవసరాల వినియోగానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని స్పష్టం చేశారు.

# బీసీల ద్రోహి జగన్‌రెడ్డి

- గత ఐదేళ్లూ నిధులు, పదవుల్లో కోత పెట్టారు
- హాస్టళ్లను భ్రష్టు పట్టించి డైట్ చార్జీలు ఇవ్వలేదు
- ఓట్లు వేయించుకుని యువతను మోసగించారు
- బీసీల పక్షపాతి చంద్రబాబు నిధులు ఇచ్చారు
- ప్రతిఒక్కరూ వ్యాపారవేత్తలు కావాలన్నదే ఆశయం
- నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ల పెంపునకు చర్యలు
- యువత, మహిళలకు స్వయం ఉపాధికి శ్రీకారం
- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖల మంత్రి సవిత

మంగళగిరి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల పక్షపాతి అని నిరూపించుకున్నారని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టి బీసీ ఫెడరేషన్‌లు ఏర్పాటు చేసి బీసీలకు పెద్దపీట వేశారు. బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని చంద్రబాబు బీసీలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. జగన్ అధికారంలోకి రాక ముందు నా బీసీలు, నా బీసీలు అని గొంతు చించుకుని చెప్పి ఓట్లు వేయించుకున్న తర్వాత రంగులు మార్చాడని మండిపడ్డారు. జగన్ వస్తే జాబ్ వస్తుందని చెప్పి ఓట్లు వేయించుకుని ఆ తర్వాత యువతను మోసం చేశాడు. నా బీసీలు అని చెబుతూ హాస్టళ్లలో కనీస నిర్వహణ కోసం నిధులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. చంద్రబాబు బీసీలను అక్కున చేర్చుకున్నారు. జగన్‌ది అసమర్థ పాలన అయితే.. చంద్రబాబుది కార్యాచరణ పాలన అని అభివర్ణించారు. జగన్ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా నిధులు కేటాయించలేదు సరికదా కార్యాల యాల్లో కూర్చోవదానికి కుర్చీలు కూడా లేవు..కూటమి అధికారంలోకి రాగానే కార్పొ రేషన్లకు నిధులు, విధులు కేటాయించామని తెలిపారు.



### సీడాప్ శిక్షణతో 10 వేల మందికి ఉపాధి

ప్రతిఒక్కరిని వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం. ఇప్పటికే పౌల్ట్రీ, షీ ఫామ్స్, మెడికల్ స్టోర్స్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్‌లలో యువతకు శిక్షణ ఇచ్చి వారు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ కూడా ప్రభుత్వమే చేసే విధంగా ప్రణాళిక రూపొందించాం. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సీడాప్ ద్వారా 10 వేల మం దికి ఉపాధి కల్పించబోతున్నాం. ఈ కార్యక్రమం జనవరి నుంచి మొదలుకానుంది. సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డితో ఈ విషయాలను చర్చించాం. సెంచూరియన్ యూనవర్సిటీ నుంచి సూచనలు, సలహాలు తీసుకున్నాం. స్థానిక ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్‌పై కూడా చర్చించాం. ఇదొక మంచి ప్రభుత్వం అనడానికి మేం చేసిన మంచి పనులే నిదర్శనం. ఎన్డీయే చెప్పిన మాట నిలబెట్టుకుంది. మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాం. ఉచిత ఇసుక ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. జగన్ భూ చట్టాన్ని రద్దు చేశాం. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకువెళుతుందని తెలిపారు.

### జగన్‌రెడ్డి బీసీలకు నామినేటెడ్ పదవుల్లో కోత పెట్టారు

నామినేటెడ్ పదవుల్లో బీసీలకు కేటాయించే 34 శాతాన్ని వైసీపీ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించింది. బీసీలు రాజకీయంగా ఎదగకూడదనేదే జగన్ ధ్యేయం. చంద్రబా బు, బీసీ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు పరచే విషయంపై కార్యాచరణ చేపట్టడంపై కూడా చర్చించాం. బీసీలకు 39,700 కోట్లు నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం. గత వైసీపీ ప్రభు త్వం బీసీలకు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేసింది. కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు కానీ కార్పొరేషన్లలో కూర్చోవదానికి కూర్చీలు కూడా లేకుండా చేశారు. టీడీపీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నిధులు విధులు కేటాయించింది. ఈ ఆరు నెలల కాలంలోనే బీసీలకు పెద్దపీట వేశాం. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీలకు దేవుడు లాంటివాడు. ఆయన పేరుతో స్కూళ్లు, హాస్టళ్లు పెట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా 107 స్కూళ్లు ఉంటే 105 స్కూళ్లను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే తీసుకొచ్చాం. గత ప్రభుత్వం రంగులు మార్చుకోవదానికి, పేర్లు మార్చుకోవడానికే సరిపోయింది. బీసీ బిడ్డలు చదువుకో వడం కూడా వైసీపీ నాయకులకు ఇష్టం లేదు. టీడీపీ హయాంలో నిర్మాణాలు చేపట్టిన స్కూల్ భవనాలు వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అసంపూర్తిగా ఉన్నాయి. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని పూర్తి చేసేందుకు నిధులు కేటాయించారు.

### గత ఐదేళ్లూ బీసీ హాస్టళ్ల పరిస్థితి దారుణం

గత ఐదేళ్లూ వైసీపీ ప్రభుత్వం బీసీ హాస్టళ్ల పరిస్థితిని దారుణంగా మార్చింది. మెయింటెనెన్స్ నిధులు లేక పిల్లలు చాలా ఇబ్బందులు పడ్డారు. వాడుకకు నీరు లేక వాష్ రూమ్స్ సరిగా లేక, లైట్లు..ఫ్యాన్లు పనిచేయక, బిల్డింగ్ లీకేజీలతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లగా అందుకు కూడా నిధులు కేటాయించారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు డైట్ బిల్ కోసం బడ్జెట్ కంటే అదనంగా రూ.45 కోట్ల నిధులు కేటాయించారు. వైసీపీ ప్రభుత్వం డైట్ చార్జీలను కూడా పెండింగ్ పెట్టి పోయింది. దీన్ని కూడా ఇటీవల చంద్రబాబు నిధులను విడుదల చేశారు. రూ.135 కోట్లు డైట్ చార్జీలకు కేటాయించారు. ఇంకా రూ.45.55 కోట్లు ఇవ్వ డానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ఆపేసింది. చంద్రబాబు బడ్జెట్‌లో రూ.11 కోట్లు కేటాయించగా అదనంగా రూ.21.60 కోట్లు మంజూరు చేశారు. వైసీపీ హయాంలో ట్యూటర్లకు జీతాలు ఇవ్వక పోవడంతో విద్యార్థులు, ట్యూటర్లు పడుతున్న ఇబ్బందులను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లాం. అందుకు కూడా ఆయన అదనంగా రూ.3.20 కోట్లు కేటాయించారు. బీసీ వేల్ఫేర్ ద్వారా 6 వేల మంది విద్యార్థులు డీఎస్సీ కోచింగ్ తీసుకుంటున్నారు. సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్‌ను కూడా ప్రారంభించాం. 100 మంది సివిల్ సర్వీస్ కోచింగ్ తీసుకుం టున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్‌ప్రెన్యూర్‌ను తయారు చేయాలన్నదే చంద్ర బాబు లక్ష్యం. మహిళా పక్షపాతి చంద్రబాబు. ఈడబ్ల్యూఎస్ తరపున 175 నియోజక వర్గాల్లో 80 వేల మందికి ఉచిత శిక్షణ ఇస్తూ వారికి కుట్టుమిషన్లు కూడా ఇవ్వబోతు న్నాం. మహిళల్లో ఎంపవర్‌మెంట్ తయారుకావాలి. వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నదే చంద్రబాబు అభిలాష. ఈ బడ్జెట్‌లోనే ఈ పనులు మొత్తం చేయదలిచాం. పౌల్ట్రీ, పాడిపరిశ్రమ అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఎవరైనా వ్యాపారం చేయ దలచుకుంటే ఎంఎస్ఎంఈ ద్వారా సబ్సిడీ రుణాలు ఇస్తూ వారిని ప్రోత్సహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. వెయ్యి జనరిక్ మెడికల్ షాపులు కేటాయిస్తాం. పౌల్ట్రీ ఫామ్స్, షీ ఫామ్స్ ఏర్పాటు చేసి బీసీలను అన్ని విధాలా ఆదుకుంటున్నామని వివరించారు.

# సీడాప్‌తో 10 వేల మంది మహిళలకు ఉపాధి

- జనవరి నుంచి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం
- గార్మెంట్స్ రంగంలో ఉచిత నైపుణ్య శిక్షణ
- గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం
- సెంచూరియన్ యూనివర్శిటీ సహకారం
- అధికారులతో చర్చించిన మంత్రి సవిత

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సమృద్ధి సాధించే లా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్), బీసీ సంక్షేమశాఖ సంయుక్తంగా జనవరి నుంచి సరికొత్త నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాయి. గ్రామీణ మహిళల్లో గార్మెంట్ రంగంలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేలా ఈ పథకం రూపకల్పన చేశారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మందిని ఇందులో భాగస్వాములుగా ఎంపిక చేస్తారు. వారందరికీ 45రోజులపాటు గార్మెంట్ రంగంలో మెళకువలు నేర్చుకునేలా ఉచితంగా శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు సీడాప్, బీసీ సంక్షేమ శాఖ సహకారంతో నాణ్యమైన జూకీ మెషిన్లు అందజేయనున్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఆయా పరిశ్రమలతో అనుసంధానించేందుకు సెంచూరియన్ యూనివర్సిటీ సహకారం అందించనుంది. పరిశ్రమల నుంచి ఆర్డర్లు అందిన తర్వాత మహిళలకు పీస్ వర్క్ ఆధారంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమల సహకారంతో మహిళలు గార్మెంట్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందు కు కావాల్సిన అన్ని వనరులు ఈ పథకం ద్వారా అందించనున్నారు. ఇందుకు సంబం ధించి బుధవారం బీసీ సంక్షేమ మంత్రి బీసీ, ఈడబ్ల్యూఎస్ మంత్రి సవిత అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి గునపాటి, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి పోలా భాస్కర్, బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ మల్లికార్జున, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యామ్‌ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ విజయ్‌కుమార్, సెంచూరియన్ యూనివర్సిటీ నుంచి జె.ఎం.రావు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సీఎంను కలిసిన ఏపీ రవాణా మంత్రి

ఉచిత బస్సు పథకంపై ఆరా



రాయచోటి(చైతన్యరథం):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మర్యాద పూర్వకంగా హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డి పలు విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించారు. వాటిలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయనున్న ఉచిత బస్సు పథకం గురించి చర్చించారు. తెలంగాణలో మహిళలకు భద్రత, సౌకర్యవంతమైన ఉచిత బస్సు ప్రయాణం దిగ్విజయంగా కొనసాగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి మండిపల్లి అభినందనలు తెలిపారు.

చైతన్యరథం

# కుహనా మేధావులారా నిజాలు తెలుసుకుని మాట్లాడండి

## అమరావతిపై విషం కక్కడం మానండి!

అమరావతిలోనే రాజధాని ఉండాలనే ఆ ప్రాంతవాసుల ఆకాంక్షల మేరకే చంద్రబాబు అక్కడ ఏర్పాటుచేశారు. అయితే కేవలం అమరావతిపై మాత్రమే దృష్టి కేంద్రీకరించడమంటే తెలంగాణ విషయంలో చేసిన తప్పే మళ్లీ చేయడం అభివృద్ధి అంతా ఒకేచోట కేంద్రీకరించడం సరైంది కాదు. అభివృద్ధి కేంద్రీకరణ విషయంలో గతంలో ఉన్న న్యాయ భావన ఇప్పుడు లేదు. నూతన ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాక ఆ భావనకు తావు లేకుండాపోయింది. వెనుకబడ్డ రాయలసీమ సమగ్రాభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. రాయలసీను కరువు పీడిత ప్రాంతం ఉత్తరాంధ్రలో నీళ్లు ఉన్నా వెనుకబడి ఉంది. ప్రాంతాల మధ్య సమాన అభివృద్ధి లేకుండా, సామాజిక న్యాయం జరగకుండా భాష ఒక్కటే రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచలేదన్న విషయం తెలంగాణ అనుభవం రుజువు చేసింది. అమరావతిలోనే అభివృద్ధి మొత్తం కేంద్రీకరించడం ద్వారా తెలంగాణ విషయంలో చేసిన తప్పే మళ్లీ చేస్తున్నారని, కృష్ణా, గోదావరి జలాల పంపిణీలో వెనుకబడిన రాయలసీమకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, వైఎస్ రాజశేఖరరెడ్డి ఆదిశగా కొంతమేరకు కృషి చేశారంటూ కుహనా మేధావి ప్రొఫెసర్ హరగోపాల్ రాజధాని అమరావతిపై విషం కక్కారు.

కుహనా మేధావులు సంఘటితంగా ఏర్పడి రాజధాని అమరావతిపై ఇంకా ఎంత కాలం నీచమైన, అసత్యాలతో కూడిన ప్రచారం చేస్తారో, ఎన్నాళ్ళు విషం కక్కుతారో, నీలి మీడియా, కూలి మీడియా ఇంకా ఎంత కాలం రోత రాతలు రాస్తుందో, విష ప్రచారం చేస్తుందో అర్ధం కావడం లేదు. దిక్కుమాలిన సాక్షి మీడియా అమరావతి మీద విషం కక్కటంలో అది వైసీపీ పక్షపాతమని సరిపెట్టకోవచ్చు. కానీ ఈ దిక్కు మాలిన మేధావులు కూడా అమరావతి మీద అవగాహన లేక మాట్లాడుతున్నారా? అల్పబుద్దితో మాట్లాడుతున్నారా? ఉద్దేశ పూర్వకంగా విషం చిమ్ము తున్నారో అర్ధం కావడం లేదు. సదస్సుల పేరుతో ఆంధ్రప్రదేశ్ వచ్చిన పనికిమాలిన, పనికిరాని మేధావులు అమరావతిపై విషం కక్కడం మళ్ళీ మొదలు పెట్టారు. సదస్సుల కోసం వచ్చిన వారు సదస్సు చూసుకొని వెళ్లిపోవాలి. అంతే తప్ప అమరావతిపై విషం కక్కడం ఏమిటి? రోత మీడియా ఏదో అడిగిందని అమరావతిపై అసంబద్ధమైన వాగుడు వాగుతారా? ఒక పక్కన 11 ఏళ్లుగా రాజధాని లేకుండా పడి వుంది. బాధ్యత ఎరిగి ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మించుకొంటుంటే చూడలేని కబోధులు, కొంత మంది కుహనా మేధావులు మళ్లీ పాత పాట మొదలెట్టారు. అమరావతి రాజధానిపై విషం కక్కడమే తమకు ప్రధానమని, మేధావుల ముసుగులో రాజకీయ వ్యభిచారం చేస్తున్నారు. ఇలాంటి వారిని సదస్సుల పేరుతో మాజీ సియం జగన్‌రెడ్డి. పక్క రాష్ట్రం నుంచి కిరాయి ఇచ్చి దిగుమతి చేసుకొని అమరావతిపై విషం కక్కిస్తున్నారనేది నిర్వివాదాంశం. వైసిపి, తన రాజకీయ ప్రయోజనం కోసం కిరాయి మేధావులను పోషిస్తున్నది. ఆయా అంశాలపై అవగాహన ఉన్నా, లేకపోయినా నిస్సిగ్గుగా తమ వాదనలను వండి వారుస్తున్నారు ఈ బాడుగ మేధావులు, ఇలాంటి కుహనా మేధావుల వల్ల సమాజానికి చేటు తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదు. సమస్య తీవ్రతను బట్టీ లోతుగా విశ్లేషించడం మానేశారు. కిరాయి, కుహనా మేధావులు. మిడిమిడి జ్ఞానంతో రాజకీయ రంగలోకి చొరబడి వారికి నచ్చిన వారికి ప్రయోజనం కల్పించడానికి భజనలు చేస్తున్నారు. అమరావతిపై అదేపనిగా విషం కక్కుతున్నారు. అనుభవశీలురైన వారు కూడా కేవలం స్వార్ధబుద్దితో ఒక రాజకీయ పార్టీకి మేలు చేయడానికి అబద్ధాలను నిజాలుగా, చెడును మంచిగా నమ్మించే ప్రయత్నం చేయడం బాధ్యతారాహిత్యం. మేధావులుగా చలామణీ అవుతున్న ఇటువంటి కుహనా మేధావుల్లో నైతిక విలువలు, ఆలోచనలు అడుగంటి పోయాయి. ఇటువంటి కుచిత మేధావుల సంఖ్య పెరిగిపోయింది. వీరు ప్రవచించే నీతులు, సుద్దులతో నిజాలు మరుగున పడుతున్నాయి. వాస్తవాలను నిర్భయంగా ప్రజలకు చెప్పలేని మేధావులు ఎవరికోసం? ఉగ్రవాదులు వల్ల వచ్చే ప్రమాదం కన్నా, అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ మరొక రాజకీయ పార్టీకి మేలు చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తున్న ఈ కుహనా మేధావుల వల్లనే అతి పెద్ద ప్రమాదం పొంచి వున్నదని చెప్పక తప్పదు. ఇటువంటి మేధావులు పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి.

అమరావతి పేరుతో మళ్లీ అదే తప్పు అని, రాయలసీను కరువు పీడిత ప్రాంతం, ఉత్తరాంధ్రలో నీళ్లు ఉన్నా వెనుకబడి ఉన్నాయని, రాయలసీమకు నదీ జలాలను మళ్లించే విషయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి కొంతమేర కృషి చేయగలిగారనే దానిని కాదనలేం అని, రాయలసీమ, ఉత్తరాంధ్రాపై మొసలి కన్నీరు కార్చిన పనికి మాలిన మేధావి ప్రొఫెసర్ హరగోపాల్. రాయలసీమ అభివృద్ధికి కృషి చేశారని మీరు కీర్తించిన పెద్ద మనిషి హరగోపాల్ వైఎస్ చేసిందేమిటో చెప్పగలరా? ప్రాంతాల మధ్య విషం పోసి విద్వేషాలు రెచ్చగొట్ట డానికి రాయలసీమ, ఉత్తరాంధ్రా ప్రజలను సిద్ధం చేస్తున్నారీ కుహనా మేధావులు. రాయలసీమను అభివృద్ధి బాట పట్టించేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, తాగునీటి వసతుల ఏర్పాటు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపన, మౌలిక సదుపాయాలు, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు అవసరమైన కార్యాచరణ రూపొందించిందే తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ కుహనా మేధావి తెలుసుకోవాలి. తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టులకు రూప కల్పన చేసింది ఎన్టీఆర్ అని మర్చిపోయారా? రాజకీయాన్ని వ్యాపారమయం చేసి, దగాకోరు విధానాలతో ఫ్యాక్షనిజం, రౌడీయిజాలతో ధనార్జనే ధ్యేయంగా రాయలసీమను గాలికి వదిలేసిన చరిత్ర వైఎస్ రాజశేఖరరెడ్డి, తనయుడు జగన్‌రెడ్డిది అని ఈ కిరాయి మేధావి తెలుసుకోవాలి. వెనుకబడ్డ రాయలసీమలో వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి రాయలసీమ అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం పెద్ద పీట వేసింది.

ఆర్థిక ఇబ్బందులతో సతమవుతూ కూడా రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేసీన విషయం తెలుసుకోవాలి ఈ మేధావి. విభజన అనంతరం గత ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయి. నాడు వలసలకు నిలయమైన అనంతపురం జిల్లా నేడు కొలువులకు నిలయంగా మారింది. నిత్యం కరువు జిల్లాగా పేరొందిన జిల్లా కార్ల ఖిల్లాగా మారింది. నాడు కరువు జిల్లా అనంత పురంలో కియా వంటి కార్ల పరిశ్రమ 11 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించడానికి చంద్రబాబు పట్టుదల, నిరంతర శ్రమే కారణం. చంద్రబాబు ఏర్పాటు చేసిన కియా కార్ల కంపెనీతో ఏపీ బ్రాండ్ మార్మోగింది. మరి అయిదేళ్లు జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు అయిందా? రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తే జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అయిదేళ్లలో రూ.11 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు తప్ప రాయలసీమ వాసిగా ఆ ప్రాంతాన్ని ఉద్ధరించిందేమిటో ఈ కుహనా మేధావి హరగోపాల్ చెప్పాలి?. వ్యవసాయ భూములకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ ద్వారా సాగునీటి సదుపాయం కల్పించి రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చి కరువు ప్రాంతమైన రాయలసీమను ఉద్యాన కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నం చేసింది తెలుగుదేశం ప్రభుత్వం.

నదుల అనుసంధానంతో రాయల సీమకు సాగునీరు అందించి రతనాల సీమగా మార్చడానికి గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కరువు కాటకాలతో మగ్గిపోయే రాయలసీమను కరువు రహిత సీమగా మార్చేందుకు గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేసింది సాక్షాత్తూ చంద్రబాబే. శ్రీశైలం బ్యాక్‌వాటర్‌ను రాయలసీమ ప్రాంతానికి మళ్లించి ఆ ప్రాంతంలో కరువును రూపుమాపాలని ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని అధికారులను, కాంట్రాక్టర్లను పరుగులు పెట్టించారు చంద్రబాబు. పోలవరం పూర్తయ్యే వరకు ఆగకుండా సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు మళ్లించి నీటివెతల నుంచి దూరం చేసేందుకు ఉద్దేశించి చేపట్టిన పట్టిసీమ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేశారు. వృథాగా పోతున్న గోదావరి జలాలను కృష్ణా వైపునకు తరలించి, డెల్టాకి వచ్చే నీటిని శ్రీశైలంలో నిలిపి పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు 451 టీఎంసీల నీటిని తరలించిందీ, రాయలసీమలో కరువు ప్రాంతాలను ఆదుకొన్నదీ గత ప్రభుత్వం కాదా? విభజన కారణంగా మిగులు జలాల ఆధారంగా నిర్మాణం చేపట్టిన తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులకు నీరు లభించని దుస్థితి నెలకొన్నది. అందుకే పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసి కృష్ణా డెల్టాకు 80 టీఎంసీల నీటిని మళ్లించి డెల్టాకు వచ్చే నీటిని రాయలసీమకు సత్వరం మళ్లించి మిగులు జలాల ఆధారంగా చేపట్టిన ప్రాజెక్టులకు నీటిని కేటాయించి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చెయ్యాలని పనులను పరుగులు తీయించారు చంద్రబాబు. హంద్రీ-నీవా పూర్తిచేసి చిత్తూరు జిల్లా కుప్పం వరకు తాగు, సాగునీరు అందించాలని, అలాగే గాలేరు-నగరి పూర్తిచేసి గండికోట నీటిని పులివెందుల వరకు తరలించారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసి రాయల సీమను ఆదుకొనేందుకు గోదావరి, పెన్నాను అనుసంధానం చేయాలని సంకల్పించారు. దీని ద్వారా 320 టీంసీలు గోదావరి జలాలు మళ్లించి రాయల సీమకు సాగునీరు అందించేందుకు వైకుంఠపురం ప్రాజెక్టుకు గత తెలుగుదేశం ప్రభుత్వం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించే సమయంలో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మోకాలడ్డి నిలిపేశాడు. మిగులు జలాలు, నికర జలాలు అడగబోమని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 2006 మార్చి 2వ తేదీన రాసిన లేఖ రాసి ఆంధ్రప్రదేశ్ నోట్లో మట్టి కొట్టారు. ఆ వైఎస్ రాజశేఖరరెడ్డి రాయల సీమకు మేలు చేసిన వాడిలా కనిపిస్తున్నాడా ఈ కుహనా మేధావికి. జగన్ పాలనలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పడకేసాయి. హంద్రీ-నీవా-సుజల స్రవంతి, గాలేరు-నగరి, వెలిగొండ, స్వర్ణముఖి, గుండ్రేవుల, గండికోట రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, ఆర్డీఎస్ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులు గాలిలో దీపాలయ్యాయి. స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశారు. రాయలసీమలో వ్యవసాయం గాలిలో దీపమై పనులు లేక ప్రజలు వలస బాట పట్టారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు జలకథలు వినిపించి రాయలసీమ రైతులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత కలిగిన సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసి రాయల సీమ ద్రోహిగా మిగిలి పోయాడు. ఇప్పటికైనా పనికిమాలిన మేధావులు సదస్సుల పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి రాజధాని అమరావతిపై పనిగట్టుకుని విషం కక్కడం మానాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు వారి బ్రతుకు ఏదో వారు బ్రతుకు తున్నారు. సదస్సుల కోసం వచ్చిన వారు, ఇతర పనులు కోసం వచ్చిన వారు, ఎవరి పనులు వారు చూసుకొని, ఆంధ్రులు ఇచ్చిన ఆతిథ్యం స్వీకరించి వెళ్ళండి. అంతే తప్ప రాజధాని అమరావతిపై విషం కక్కడం, పుల్లలు పెట్టి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే పనికి మాలిన మాటలు మానండి.

- నీరుకొండ ప్రసాద్

---

- బీసీల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నారు
- గత బడ్జెట్ కన్నా అదనంగా రూ.155.32 కోట్ల నిధులు
- అమరావతిలో ఐదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు
- నామినేటేడ్ పోస్టులలో 34 శాతం కోటా హర్షణీయం
- కూటమి ప్రభుత్వ నిర్ణయాలను స్వాగతిస్తున్నాం
- గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి

## దటీజ్ చంద్రబాబు...

విజయవాడ(చైతన్యరథం): స్థానిక సంస్థలతో పాటు నామినేటెడ్ పోస్టులలో కూడా బీసీలకు 34శాతం కోటాను అమలు చేసి చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించి బీసీల అభ్యున్నతికి కట్టుబడిన ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు మరో మారు నిరూపించుకున్నారని గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు మేలు చేసే పలు నిర్ణ యాలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఏపీలో బీసీల కోసం ప్రీ, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులకు రూ.254.48 కోట్లు, బీసీ హాస్టల్ విద్యార్థులకు రూ.155.32కోట్ల అదనపు చెల్లింపు, డైట్ బిల్లులకు రూ.45.52 కోట్లు, కాస్మోటిక్ చార్జీల కింద రూ.21.60 కోట్ల మంజూరుతో పాటు అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీ యమన్నారు. వెనుకబడిన తరగతులపై సీఎం చంద్రబాబు వరాల జల్లు కురిపించి 104 హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటు, అసం పూర్తిగా నిలిచిన 5బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ.85 కోట్లు కేటాయించ డాన్ని బీసీ కుటుంబాల తరఫున స్వాగతించారు. ఇలా గత బడ్జెట్ కంటే అదనంగా 155.32 కోట్లు చెల్లిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని, దీని వెనుక బీసీ సంక్షేమ మంత్రి సవిత కృషిని కొనియాడారు.గత ప్రభుత్వ తప్పిదం వల్ల స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న కోటా 34 శాతాన్ని 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీలకు 16500 పదవులు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం తిరిగి 34శాతం కోటాను




అందించడానికి సిద్ధంగా ఉందని, దీనికి కావలసిన న్యాయ ప్రక్రియను ముందుకు నడిపిస్తున్నట్లు చంద్రబాబు స్వయంగా ప్రకటించి బీసీలపై చిత్తశుద్ధిని చాటుకున్నారని ప్రశంసించారు.

# చిన్నారి చికిత్సకు సీఎం చంద్రబాబు సాయం

రంపచోడవరం (చైతన్యరథం): ఎటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన కొత్తపల్లి జయరాజు కుమార్తె మోక్షితకు లివర్ వ్యాధితో బాధపడుతోంది. వైద్య ఖర్చుల నిమిత్తం ఆమెకు సాయం చేయాలని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త విజయభాస్కర్ మంగళవారం సీఎం చంద్రబాబునాయుడును కలిసి కోరారు. స్పందించిన ఆయన బాలిక వైద్య ఖర్చులకు రూ.11 లక్షలు మంజూరు చేశారు. నియోజకవర్గంలో వివిధ సమస్యలను తెలియజేసేందుకు మంగళవారం రాత్రి ఎమ్మెల్యే దంపతులు తాడేపల్లిలో చంద్రబాబును కలిశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మూడేళ్ల



మోక్షిత తల్లిదండ్రులను సీఎం వద్దకు తీసుకెళ్లి విషయాన్ని చెప్పారు. దీంతో చలించిన సీఎం తక్షణమే నిధులు మంజూరు చేశారు.

# వైసీపీ పాలన అవకతవకలపై లెక్క తేలుస్తాం



శ్రీకాకుళం (చైతన్యరథం): నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశ), 20 సూత్రాల అమలుపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ పాలనలో లోపాలు, అవకతవకలపై చర్చించారు. పలువురు ఎమ్మెల్యేలు స్థానిక సమస్యలను లెవనేత్తారు. వాటికి సరైన సమాధానాలు చెప్పలేక అధికారులు బిక్కముఖం పెట్టారు. సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు మాట్లాడుతూ 'కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తా. చేపట్టాల్సిన పనులకు సంబంధించి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయండి. సంక్షేమ పథకాలు అమలుపై నిరంతరం సమీక్షలు ఉంటాయి. ఉపాధి హామీ నిధులు సద్వినియోగం చేసుకోవాలి. మత్స్యకార గ్రామాల్లోనూ ఉపాధి హామీ పనులు జరగాలి. జల్జీవన్ మిషన్ పనులూ గడువులోగా పూర్తి కావాలి. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి. అని అన్నారు. అనంతరం 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ జిల్లాలో సరైన ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో గత ఆర్థిక సంవత్సరంలో రూ.230 కోట్ల ఉపాధి హామీ నిధులు వెనక్కి వెళ్లిపోయినట్లు వివరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

ఎమ్మెల్యే కూన రవికుమార్ వివిధ శాఖల అధికారులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'మేం ఇక్కడే పుట్టాం... పెరిగాం... జిల్లాలోని వనరులపై బాగానే అవగాహన ఉంది. మీరు ఏదో చెబితే వినేందుకు ఇక్కడ లేం' అని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈపై మండిపడ్డారు. జల్జీవన్ మిషన్ పనులపై చర్చ జరుగుతుండగా అధికారుల మాటలకు అభ్యంతర తెలుపుతూ ఆయన ఈ విధంగా స్పందించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలూ గందరగోళంగా ఉన్నాయంటూ పరిశ్రమలు, డీఆర్డీఏశాఖల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు అశోక్, గొండు శంకర్, గౌతు శిరీష స్థానిక సమస్యలపై మాట్లాడారు. సమావేశంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జడ్పీ సీఈవో పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై అవగాహన

జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఓటర్లగా నమోదు చేయించాలని రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ కమిషనర్, జిల్లా ఎలక్ట్రోరల్ అబ్జర్వర్ ఎంవీ శేషగిరిబాబు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంపై చర్చించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటర్ల సవరణ, నమోదు ప్రక్రియ జరిగిందన్నారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలుంటే తెలియ జేయాలన్నారు. ప్రత్యేక ఓటర్ల సవరణ వచ్చే ఏడాదిలో నాలుగుసార్లు జరగనుందని తెలిపారు

# మన్యం కాఫీకి గిట్టుబాటు ధర కల్పిస్తాం



చింతపల్లి (చైతన్యరథం): మునుపెన్నడూ లేని విధంగా గిరిజన రైతులు పండిస్తున్న కాఫీకి గిరిజన సహకార సంస్థ గిట్టుబాటు ధరలు ప్రకటించిందని చింతపల్లి జీసీసీ డీఎం దేవరాజ్ అన్నారు. మంగళవారం ఆయన జున్నుల గ్రామంలో రైతులతో సమావేశమయ్యారు. అంతర్జాతీయ మార్కెట్లో మన్యం కాఫీకి మంచి ధరలు పలుకుతున్నాయన్నారు. కొందరు దళారులు, వ్యాపారులు ముందుగా రైతులకు కొంత పెట్టుబడుల రూపంలో డబ్బులను ఇవ్వడం ద్వారా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. చింతపల్లి డివిజన్ పరిధిలో ఈ ఏడాది 650 టన్నుల కాఫీ గింజలు కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తూకాల్లో మోసాలు, ధరల్లో తేడాలు లేకుండా పారదర్శకంగా జీసీసీ సిబ్బందిని గ్రామాలకు పంపించి పంటను కొనుగోలు చేస్తామన్నారు. నేరుగా రైతుల ఖాతాల్లోకే సొమ్ములు జమ చేస్తామని పేర్కొన్నారు. థింసా ఆర్గానిక్ ఎఫ్పీఓ ద్వారా గిరిజన రైతులు పండిస్తున్న కాఫీకి గిట్టుబాటు ధరలు చెల్లించి కొనుగోలు చేస్తున్నామని సీఈఓ దేవీప్రవళిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాఫీ పార్చిమెంటు కిలో రూ.335, చెర్రీ రూ.175, రొబస్టా కిలో రూ.103కు కొంటున్నామన్నారు. కిలో పండ్లు ధర రూ.55గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కిలో పచ్చిపసుపు రూ.20కి కొంటున్నట్లు వివరించారు.

# యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయం

అరసవల్లి (చైతన్యరథం): నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా నైపుణ్యాభివృద్ధి సంస్థను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిందని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మంగళవారం శ్రీకాకుళంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ పారిశ్రామిక సంస్థల యాజమాన్య ప్రతినిధులతో హెచ్ఆర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడికి వెళ్లినా ఉత్తరాంధ్రకు చెందిన కార్మికులు కనిపిస్తారని, సమస్యకు పరిష్కారం చూపేలా, జిల్లాలో వేలాదిమందికి ఉపాధి కల్పించేలా పారిశ్రామికవేత్తలు ఉద్యోగ విప్లవానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు.




# గత వారం రోజుల్లో 114.4 మి.మీ. వర్షం

- చేతికొచ్చిన పంట తడిచిపోవడంతో లబోదిబోమంటున్న రైతులు

విజయనగరం (చైతన్యరథం): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతకు తీవ్ర నష్టం చేకూర్చాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీటి పాలవ్వడంతో అయోమయ స్థితిలో పడిపోయాడు. వేల రూపాయలు అప్పు తెచ్చి సాగు చేస్తే వర్షాలు నిండా ముంచాయని లబోదిబోమంటున్నాడు. విజయనగరం జిల్లాలో గత వారం రోజుల్లో 114.4 మి.మీ. వర్షం కురవడంతో వరి, మొక్కజొన్న, అపరాలు తదితర పంటలు ముంపునకు గురై కర్షకుడికి కన్నీరు మిగిల్చాయి. జిల్లాలో ఖరీఫ్లో 2.35 లక్షల ఎకరాల్లో వరి పంట సాగైంది. దాదాపు 98 శాతం వరకు కోతలు పూర్తయ్యాయి. విక్రయించిన 24 గంటల్లోనే డబ్బులు జమవుతున్నాయని ఆనంద పడే లోపు వానలు కర్షకుల గుండెల్లో అలజడి రేపాయి. 889 హెక్టార్ల విస్తీర్ణంలోని వరి చేల్లో నీరు చేరడంతో పంటను రక్షించుకునేందుకు నానా తిప్పలు పడుతున్నారు. పలు చోట్ల ధాన్యం గింజలు మొలకలు వస్తున్నాయని, రంగు మారిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. చేతికందే దశలో వర్షార్పణం కావడంతో ఆవేదన చెందుతున్నారు.



## అన్నదాతలను కలవరపెడుతున్న వర్షాలు



మన్యం (చైతన్యరథం): మన్యంలో రెండు రోజులుగా మళ్లీ చిరు జల్లులు పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటను రక్షించుకునేందుకు అవస్థలు తప్పలేదు. వరి పంట కోతలతోపాటు పలుచోట్ల ధాన్యం విక్రయిస్తున్న సమయంలో వర్షం రాకతో నష్టం తప్పదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో మండలంలో సుమారు 6231 ఎకరాల్లో వరి సాగుచేయగా ఇప్పటికే 4755 ఎకరాల విస్తీర్ణంలో కోతలు పూర్తయ్యాయి. కొంతమేర పొలాల్లో పనలుగా ఉండగా, మరి కొంత కుప్పలుగా వేస్తున్నారు. రాజవొమ్మంగి మండలంలో మంగళవారం వర్షం పడటంతో వర్షం పడటంతో ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పారు. రానున్న రెండు రోజులు వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యంపై టార్పాలిన్లు కప్పుకోవాలని, వర్షానికి తడవని ప్రాంతాల్లో పంటను భద్రపరచుకోవాలని ఏవో చక్రధర్ సూచించారు. పొలాల్లో పనలు ఉండిపోతే మొలక రాకుండా లీటరు నీటిలో 5 గ్రాములు ఉప్పు కలిపి పిచికారీ చేయాలని ఏవో సూచించారు.

# యేసు క్రీస్తు జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

● క్రైస్తవ సోదరులతో కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): యేసు క్రీస్తు జీవితం, బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు లాడ్జి సెంటర్‌లోని నార్త్ ప్యారిష్ చర్చి నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలోని పాస్టర్‌లు ఆమెకు దీవెనలు అందించారు.

ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులను ఉద్దేశించి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం ఇవన్ని జీసస్ తన జీవితం ద్వారా మనకు ఇచ్చిన సందేశాలనీ, వీటిని మనం తప్పక ఆచరించాలని, సకల మానవాళికి ఏసు క్రీస్తు ప్రవచించిన ప్రేమ, కరుణ, ఇతరుల పట్ల ఆచరిస్తే ప్రపంచంలో శాంతి నెలకొంటుందని, క్రీస్తు మార్గంలో అందరి జీవితాలు సుఖశాంతులతో, ఫరిడవిల్లుతాయని యేసు క్రీస్తు జన్మదినం విశ్వవ్యాప్తంగా ఎంతో సంతోషకరమైన రోజు అని, ప్రజలు ఆనందోత్సవాల మధ్య ప్రజలు సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని, యేసు క్రీస్తు దీవెనలు మనందరిపై ఉండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

# యేసు బోధనలు అనుచరణీయం

● క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన "ఆళ్ళ"



గన్నవరం (చైతన్యరథం): ప్రేమ, శాంతి, దయాగుణం, కరుణ కలిగి సమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించటానికి యేసుప్రభువు జన్మించాడని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం, రంగన్నగూడెంలోని సి.ఎస్.ఐ చర్చిల బుధవారం ఉదయం సంఘ కాపరి బట్టు చంద్రరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, సి.ఎస్.ఐ చర్చి కమిటీ పెద్దల ఆధ్వర్యంలో క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేసి సాంప్రదాయబద్ధంగా ప్రార్థనలు నిర్వహించారు. సి.ఎస్.ఐ చర్చి ఆవరణలో ఫ్లోరింగ్ టైల్స్ వేయటానికి సహకారం అందించాలని గ్రామ పెద్దలను సి.ఎస్.ఐ చర్చి కమిటీ పెద్దలు కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తాయి

● జాతీయస్థాయిలో మెడల్స్‌ను సాధించిన చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై దృష్టిసారిస్తే మరిన్ని మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ఏ స్కేటర్లకు జాతీయస్థాయిలో మెడల్స్ సాధించడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన చిన్నారులకు బొండా ఉమా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ... ఈ నెల ఐదు నుండి 15 వరకు మైసూర్, బెంగళూరు, కోయంబత్తూరులలో జరిగిన 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నియోజకవర్గానికి చెందిన బెజవాడ రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులు పలు పథకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈఏడాది అంతర్జాతీయస్థాయి పోటీలకు ముగ్గురు క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని, అంతర్జాతీయ స్థాయిలో రజత పతకం సాధించిన సీఎచ్ ఆర్యన్‌కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన వరుణ్ కృష్ణ, ఎం. నైనికలను అభినందించారు. క్రీడాకారులకు ఎటువంటి సహాయ,సహకారాలు కావాలన్నా తనవంతు సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వీరమాచినేని లలితా, కోచ్‌లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదల నాయకుడు ఎమ్మెల్యే గద్దె రామమోహన్

● కొనియాడిన టీడీపీ నేతలు.... ● రూ.17.50 లక్షల విలువైన చెక్కులు అందజేత



విజయవాడ (చైతన్యరథం): ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేదప్రజల మనిషి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా కొనియాడారు.

నియోజకవర్గంలోని ప్రజలకు ఏ కష్టమొచ్చినా వెంటనే అక్కడకు వెళ్ళి వారికి కొండంత ధైర్యాన్ని అందిస్తున్నారన్నారు. ప్రభుత్వపరంగా సహాయం అందేలా చేయడమే కాకుండా తన సొంత నిధులతో కూడా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సహాయాన్ని అందిస్తున్నారని అన్నారు. అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 18 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.17.50 లక్షల విలువైన చెక్కులను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నాగుల్‌మీరా మాట్లాడుతూ... పేదలు ఆరోగ్య చికిత్సల కోసం అధికంగా డబ్బును ఖర్చు చేస్తుంటారని, అలాంటి వారికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సలకు ఖర్చు చేసిన వాటిలో అత్యధిక భాగాన్ని తిరిగి ప్రభుత్వం నుంచి అందజేయడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తూర్పు నియోజకవర్గంలో ఎక్కువ మందికి సహయం అందేలా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చూస్తున్నారని అన్నారు. అందువల్లనే ఆయన మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచారని తెలిపారు.

## రూ.20 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశాం : ఎమ్మెల్యే గద్దె రామమోహన్

1995 సంవత్సరంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత సీఎంఆర్ఎఫ్‌ను ప్రవేశపెట్టారని, అప్పటి నుంచి వైద్యసేవలకు అయిన ఖర్చును సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు అందజేస్తున్నారని గద్దె రామమోహన్ అన్నారు. 2014-19 సంవత్సరంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఒక్క తూర్పు నియోజకవర్గ పరిధిలోనే అత్యధికంగా రూ.20 కోట్ల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందచేశామని చెప్పారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అడిగిన వారికి లేదనకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం చేస్తున్నారని అన్నారు. 2019-24 సంవత్సరంలో అధికారంలో ఉన్న వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క తూర్పు నియోజకవర్గంలో 10 మందికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులను అందజేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 126 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయాన్ని అందించానని చెప్పారు.

కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు గద్దెరామమోహన్ సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులను మంజూరు చేయించి వారికి అండగా ఉంటున్నారని చెప్పారు. గత 35 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం చేయడమే కాకుండా వైద్యులతో మాట్లాడి తక్కువ ఖర్చుతో వైద్యం చేయించేలా చూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, పోట్లూరి సాయి బాబు, రత్నం రమేష్, వేముల దుర్గారావు, రాయి రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భారతావని గర్వించే రాజకీయ శిఖరం వాజ్‌పేయ్

● చిలకలూరిపేట పట్టణంలో ఘనంగా వాజ్ పేయ్ శతజయంతి వేడుకలు

● మాజీ ప్రధాని విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించిన మాజీ మంత్రి



చిలకలూరిపేట (చైతన్యరథం): స్వతంత్ర భారత చరిత్రలో గొప్ప రాజనీతిజ్ఞుడిగా, భారతావని రక్షణార్థం దేశానికి అణు కవచం తొడిగిన ధీరుడు, ప్రత్యర్థులు సైతం మెచ్చే అజాత శత్రువు, దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన దార్శనికుడు, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయ్ అని, అటువంటి మహనీయుని విగ్రహం చిలకలూరిపేట పట్టణంలో ఏర్పాటు చేయడం నియోజకవర్గానికే గర్వకారణమని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఏర్పాటుచేసిన వాజ్ పేయ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. భారతావని గర్వించే రాజకీయ శిఖరం, మచ్చలేని వ్యక్తి, మకుటం లేని మహారాజు, భారతరత్న, కవి, ఉర్రూతలూగించే ప్రసంగాల్లో దిట్ట, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహం చిలకలూరిపేటలో నెలకొల్పడం నియోజకవర్గంతో పాటు రాష్ట్రానికే గర్వకారణమని పుల్లారావు అభిప్రాయపడ్డారు. నైతిక విలువలకు కట్టుబడి, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం దేశ ప్రధాని పదవిని కేవలం ఒక్క ఓటు తేడాతో తృణప్రాయంగా వదిలేసిన రాజకీయ శిఖరం వాజ్ పేయ్ అని, ప్రోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి సామర్థ్యాలు, శౌర్యప్రతాపాలను ప్రపంచానికి చాటి చెప్పిన ధీరోధాత్తుడని ప్రశంసించారు. టెలికం రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు నాందిపలికి, ప్రజల మధ్య అంతరాలను సాంకేతికంగా తగ్గించడంలో వాజ్ పేయ్ విజయం సాధించారని, జాతీయ రహదారుల నిర్మాణంలో నూతన సంస్కరణలకు నాందిపలికి దేశ ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు వాజ్ పేయ్ అని పుల్లారావు కొనియాడారు. గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గ్రామాలను అనుసంధానిస్తూ దేశవ్యాప్తంగా లక్షల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం వాజ్ పేయ్ హయాంలోనే జరిగిందని, అంగన్‌వాడీ కేంద్రాలకు రూపకల్పన చేసి, పేద పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించిన ఘనత కూడా వాజ్ పేయ్‌కే దక్కుతుందన్నారు. భారతదేశాన్ని అనుసంధానిస్తూ జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలన్న వాజ్ పేయ్ ఆలోచన వెనక, నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు ఎంతో ఉందని పుల్లారావు చెప్పారు.

# పేదల పెన్నిధిగా సీఎం సహాయనిధి

◆ రూ. 22 లక్షల చెక్కులు పంపిణీ



చంద్రగిరి, (చైతన్యరథం): సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఆసరాగా నిలుస్తోందని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఐదుగురు లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్ లోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాలకు చెందిన ఐదుగురు బాధితులు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తులు చేసుకున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సీఎం సహాయనిధికి దరఖాస్తులు చేసుకున్న బాధితుల వివరాలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయ నిధిని నిధులు మంజూరు చేయించారు. రామచంద్రాపురం మండలం మిట్ట కంద్రిగ గ్రామానికి చెందిన కారేటి రామకృష్ణారెడ్డికి రూ.89424, జి రమాదేవికి రూ. 51300, పి రవికి రూ.43800 రూపాయలు, తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ కు చెందిన పసుపులేటి వెంకటకృష్ణ వంశీ కి రూ.1500000లు, తుడా క్వార్టర్స్‌కు చెందిన మదన శేఖర్‌కు రూ.4,16954 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను చెక్కులను ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు. గ్రామాలలో బాధితుల సమస్యలను తెలుసుకుని సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేసినందుకు ఎమ్మెల్యే పులివర్తి నానికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెక్కల మహేష్ నాయుడు, తులసి నాయుడు, సురేంద్ర నాయుడు, మునిరట్నం నాయుడు, గంగాధర్ నాయుడు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిరంజీవి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

ముఠా నేత కాకాణి చెబితే

# పాపాల శేషయ్య పునీతుడైపోతాడా?

◆ టీడీపీ నేత సండి రమేష్ యాదవ్ ధ్వజం



అమరావతి(చైతన్యరథం): అన్యాయానికి గురైన మహిళకు అండగా నిలవాల్సిందిపోయి తన ముఠా సభ్యుడిని వెనకేసుకు రావడం మాజీ మంత్రి కాకాణి వ్యక్తిత్వానికి నిదర్శనమని టీడీపీ నేత సండి రమేష్ యాదవ్ ధ్వజమెత్తారు. వెంకటాచలం మండలంలో ఎక్కడ ఆరా తీసినా శేషయ్య ఎన్నెన్ని పాపాలు చేశాడో తెలుస్తుందన్నారు. వెంకటాచలంలో మండల నాయకులతో కలిసి టీడీపీ నేత సండి రమేష్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. తన మీద మూడు అక్రమ కేసులు బనాయించినప్పుడు కాకాణికి యాదవులు, బీసీలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. 2019లో వైసీపీ పాలన బీసీలపై దాడులు, కక్షసాధింపులు, వేధింపులతోనే మొదలయిందని ఆరోపించారు. సరేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో రాజకీయ పోరాటం చేయలేక ఐదేళ్లూ అమాయకులను అక్రమ కేసులతో వేధించిన కాకాణి టీడీపీ నేతల గట్స్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గోవర్ధన్ రెడ్డి చేసిన పాపాలకు నిష్కృతి లేదన్నారు. ఇక గెలిచేది లేదు..పొడిచేదీ లేదన్నారు. ఇక ఆ ఉత్తర కుమార ప్రగల్భాలు ఆపాలని హితవు పలికారు. మహిళను లైంగికంగా వేధించిన కేసులో అరెస్టయిన మండల శేషయ్యను వెనకేసుకు వస్తూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శేషయ్య వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని, ఆయన వ్యక్తిత్వం అమోఘమని కాకాణి చెప్పడం చూసి వెంకటాచలం ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కాకాణి చెబితే శేషయ్య వ్యక్తిత్వం అమోఘం అయిపోతుందా అని ప్రశ్నించారు. దొంగల ముఠా నాయకుడు తన అనుచరులను మంచోళ్లను చెప్పక దొంగలని ఒప్పుకుంటాడనుకోవడం అత్యాశే అవుతుందన్నారు. గోవర్ధన్ రెడ్డి వీధుల్లోకి వచ్చి నేరస్తుడిని మంచోడని గుండెలు బాదుకున్నంత మాత్రానా చెడుపనులు చేసే మండల శేషయ్య మంచోడైపోలేదన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధితురాలికి అండగా నిలవాల్సిందిపోయి నిందితుడికి వత్తాసు పలకడాన్ని సర్వేపల్లి ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. కాకాణికి చిత్తశుద్ధి ఉంటే బాధిత మహిళను పలకరించిన తర్వాత మాట్లాడాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన ఒక మహిళ ఏ స్థాయిలో వేధింపులకు గురైవుంటే పోలీసులను ఆశ్రయించి గోడు వెళ్లబోసుకుందోనని సామాన్యుడు కూడా ఆలోచిస్తున్నాడన్నారు. కాకాణి మాత్రం అవేమి పట్టించుకోకుండా తన దొంగల ముఠాలోని సభ్యుడిని వెనకేసుకురావడం దుర్మార్గమని దయ్యబట్టారు. శేషయ్య చేసిన పాపాలు, అమాయకులను గురిచేసిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావన్నారు. అబద్ధాలాడడం కాకాణి గోవర్ధన్‌రెడ్డి తన పేటెంట్‌గా మార్చుకున్నాడన్నారు.

మండల శేషయ్య చేసిన పాపాలే ఆయన్ని శాపాలై వెంటాడుతున్నాయన్నారు. యాదవ సామాజికవర్గం వేధింపులకు గురవుతోందని కాకాణి తాను అధికారంలో ఉన్నపుడు గుర్తుకు రాలేదన్నారు. 2019 జూన్‌లో సర్వేపల్లి గడ్డపై వైసీపీ పాలన మొదలైందే బీసీలపై వేధింపులు, కక్షసాధింపులతోనేనని అన్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన తనపై గతంలో మూడు అక్రమ కేసులు బనాయించినప్పుడు యాదవులు గుర్తుకు రాలేదా అని ఆ రోజు కాకాణి బుద్ధి ఏమైందని నిలదీశారు. కాకాణి మీద, ఆయన అనుచరులపై లెక్కలేనన్ని కేసులున్నా రౌడీషీట్లు లేవన్నారు.

తన మీద మూడు అక్రమ కేసులు బనాయించి రౌడీషీటు ఓపెన్ చేసినప్పుడు కాకాణికి యాదవుల ప్రయోజనాలు గుర్తుకురాలేదా అని నిలదీశారు.

గతంలో పోలీసులను అడ్డుపెట్టుకుని వెంకటాచలం మండలంలో కాకాణి, ఆయన అనుచరులు చేసిన అవినీతి, అక్రమాలు, దందాలకు లెక్కేలేదన్నారు. వెంకటాచలంలో ప్రజల మధ్యకు వెళ్లి ఆరా తీస్తే శేషయ్య చేసిన పాపాలన్నీ బయట పడతాయన్నారు.

ఒక మహిళ ధైర్యంగా బయటకు వచ్చి తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను ఆశ్రయించడం టీడీపీ పాలనవల్లేనన్నారు. ఏదైనా కష్టం, సమస్య వచ్చి శేషయ్యను ఆశ్రయిస్తే లైంగికంగా ఎలా వేధించాడో బాధిత మహిళలను అడిగితే చెబుతారన్నారు.

వెంకటాచలం పంచాయతీలోనే కాదు మండల పరిధిలో ఎక్కడ విచారించినా శేషయ్య వ్యక్తిత్వం ఏంటో తెలుస్తుందన్నారు. ఇప్పుడు గుండెలు బాదుకుని మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డితో పాటూ ఆయన శిష్యుడు శేషయ్య అక్రమ కేసులు బనాయించి జైలు పాల్జేసిన బాధితులు ఎందరో లెక్క లేదన్నారు. బీసీ వర్గానికే చెందిన యనమల రాజేంద్ర వైసీపీని వీడి టీడీపీలో చేరాడని అక్రమ కేసులు బనాయించి 50 రోజులు జైలులో పెట్టించారన్నారు. వైసీపీ పాలనలో ముగ్గురు అమాయకులను బలితీసుకున్న ఎస్సై కరిముల్లాపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి వత్తాసు పలికిన కాకాణి ఈ రోజు పోలీసు అధికారులను బెదిరించడం విచిత్రంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి, ఆయన ముఠా చేసిన అవినీతి, అక్రమాలకు అంతే లేదన్నారు. అప్పట్లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో రాజకీయంగా పోరాడే దమ్ము,ధైర్యం లేక అమాయకులైన కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్న కాకాణి ఈ రోజు గట్స్ గురించి మాట్లాడటం చూస్తే వింతగా ఉందన్నారు. కాకాణి ఇక గెలిచేది లేదు..పొడిచేదీ లేదు..ఇకనైనా ఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం మానుకోవాలని హితవు పలికారు.



# మల్లీ.. నీకు నేనున్నా

◆ కార్యకర్త నివాసానికి వెళ్లి పరామర్శించిన మంత్రి నారాయణ

◆ ఏ అవసరం వచ్చినా ఫోన్ చెయ్యమని భరోసా

◆ వైద్య ఖర్చులతో పాటు బ్యాటరీ ట్రైసైకిల్ అందజేత

నెల్లూరు, (చైతన్యరథం): మల్లీ నీకు నేనున్నా.. ఏ అవసరం వచ్చినా వెంటనే ఫోన్ చెయ్యి... అర్ధరాత్రయినా స్పందిస్తా... అంటూ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ బుధవారం నారా లోకేష్ సేవాసమితి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచి మల్లికార్జునరెడ్డికి భరోసా కల్పించారు. నెల్లూరు నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న మల్లికార్జున రెడ్డి ఎంతో చురుగ్గా టీడీపీ అభ్యున్నతికి క్షేత్రస్థాయి నుంచి కృషి చేశాడు. జరిగిన ఎన్నికల్లో మంత్రి నారాయణ గెలుపునకు విశేషంగా కృషి చేశారు. ఇటీవల కొంతకాలంగా మల్లి అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చలించిపోయారు. నెల్లూరుకు విచ్చేసిన మంత్రి నారాయణ స్వయంగా మల్లి నివాసానికి క్రిస్మస్ పండుగ వేళ వెళ్లారు. ఎంతో చురుగ్గా ఉండే మల్లిని ఆ పరిస్థితిలో చూసి ఒక్కసారిగా చలించిపోయారు. ఆప్యాయంగా మల్లిని దగ్గరకు తీసుకుని పలకరించారు. ఎలా ఉన్నావ్ అని మంత్రి అడగ్గానే అక్కడ ఒక్క సారిగా నిశబ్దవాతావరణం నెలకొంది. దీంతో చలించిపోయిన మంత్రి నారాయణ మల్లిని ఆదుకునేందుకు తానెప్పుడు ముందుంటానని భరోసా ఇచ్చారు. మల్లికి అవసరమైన వైద్యఖర్చులను భరించడంతో పాటు ప్రస్తుతం తాను బయటకు వచ్చేందుకు వీలుగా ఎలక్ట్రికల్ బ్యాటరీ ట్రైసైకిల్‌ను అందజేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రి నారాయణ భరోసా కల్పించారు. దీంతో మల్లితో పాటు అతని కుటుంబసభ్యులు, టీడీపీ శ్రేణులు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు.



# క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట (చైతన్యరథం): ప్రపంచమంతా ఎంతో ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా సూళ్లూరుపేట పాలవల్లి వారి వీధిలోని షారోను ప్రార్థన మందిరంలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ షారోను ప్రార్థన మందిరంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ఒక గొప్ప పండుగని అదేవిధంగా ఏసుక్రీస్తు ఎన్నో త్యాగాలు చేసిన ఫలితంగా ఆయన జన్మదిన వేడుక క్రిస్మస్ పండుగను జరుపుకుంటున్నామన్నారు. భక్తులందరూ కూడా సమతా మమత కరుణ దయలతో కూడినటువంటి హృదయాలతో సాటి మనిషికి సహాయం చేసే మనస్తత్వంతో ఉండాలనీ చెప్పేది క్రిస్మస్ పండుగ ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరు కూడాను తోటి వారి పట్ల గౌరవంతో మర్యాద ప్రేమ ఆధార మన్ననలతో నడుచుకోవడమే క్రిస్మస్ జన్మదిన వేడుకలని తెలిపారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఏజీ కిషోర్ లాయర్ సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పాస్టర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మతసామరస్యంతోనే మానవాళి మనుగడ

నెల్లూరు, (చైతన్యరథం): క్రిస్మస్ సందర్భంగా నెల్లూరు నగర పరిధిలో 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్‌పేట మెయిన్ రోడ్డులోని రామ్ నగర్ చర్చిల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ షరణి పొంగూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ షరణికి స్థానిక క్రైస్తవ సోదరులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బిషప్, పాస్టర్ల నుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా బిషప్, పాస్టర్లు బాల ఏసు ప్రతిమను చర్చి ఆవరణంలో ప్రదర్శిస్తూ ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ షరణి కూడా చర్చిలో ప్రార్ధనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రిస్మస్ పండుగను ప్రతీ ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ఏసు ప్రభువు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు తిరుమల నాయుడు, స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.







# రాజకీయాల్లో అపర చాణుక్యుడు వీరారెడ్డి

◆మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

◆ఘనంగా మాజీ మంత్రి బిజువేముల వీరారెడ్డి 24వ వర్ధంతి

◆అశేష జనవాహిని మధ్య ప్రముఖుల నివాళి

బద్వేల్ (చైతన్యరథం): కడప జిల్లా రాజకీయాన్ని తన కనుసైగల్లో నియంత్రించిన అపర చాణుక్యుడు మాజీ మంత్రి బిజువేముల వీరారెడ్డి అని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రశంసించారు. మాజీ మంత్రి బిజువేముల వీరారెడ్డి 24వ వర్ధంతిని బుధవారం బద్వేల్‌లో ఘనంగా నిర్వహించారు. వీరారెడ్డి ఘాట్ వద్ద దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బీజేపీ నేత బొజ్జ రోశన్న, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, లీల కైవల్య రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త భూపేష్‌రెడ్డి, ప్రముఖ నేత్ర వైద్యులు రవికుమార్‌రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మంచూరు సూర్యనారాయణరెడ్డి లతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వీరారెడ్డి ఘాటు వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వీరారెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ వీరారెడ్డి రాజకీయ రంగ ప్రవేశించి సమితి ఎన్నికల్లో పోటీ చేశాంని అన్నారు. తర్వాత ఆరుసార్లు బద్వేల్ ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా పనిచేసి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన బద్వేల్ వీరారెడ్డిగా పేరు పొందారని ప్రశంసించారు. అనంతరం ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు తిలకించారు. హైదరాబాద్‌కు చెందిన మెడ్ విజ్ కంటి, దంత, షుగర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి ప్రజలు భారీగా తరలివచ్చి వైద్య చికిత్సలు పొందారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. అలాగే భారీఎత్తున బివిఎస్ఆర్ కళాశాల ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జయరాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు ముని రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, బద్వేల్ పట్టణ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు రవి కుమార్ రెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, బి కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, అట్లూరు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ అర్వ శ్రీనివాసులురెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బుజి వేముల రామచంద్రారెడ్డి , ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, సర్పంచ్ సుధా, జహంగీర్ భాష, నాగభూషణం, బొమ్మన సుబ్బరాయుడు, బొమ్మన విజయ్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రసాద్, మిత్తికాయల రమణ, ఝాన్సీ, లక్ష్మీదేవి, గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, రంతు, అడ్వకేట్ ప్రసాద్, సర్పంచ్ సుధాకర్ యాదవ్, నరసింహనాయుడు, మిత్తి కాయలరమణ,ప్రసాద్ రెడ్డి, గోడి రమణారెడ్డి, సాలపురెడ్డి.మనోహర్ రెడ్డి, పి బ్రహ్మానందరెడ్డి, పరమేష్ యాదవ్ (బాబా) అన్ని మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరారెడ్డి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వేల కోట్లు ఖర్చు చేసినా దాహార్తి తీర్చని వైసీపీ సర్కార్

◆ఐదేళ్లు పాలించినా సమ్మర్ స్టోరేజ్ లీకేజీలు పూడ్చని వైనం

◆మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చేస్తాం

◆పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి




పులివెందుల (చైతన్యరథం): పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పాడా పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసినా తాగునీటి సమస్యను పరిష్కరించ లేకపోయారని, వారు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కూటమి ప్రభుత్వం రావడం వల్లనే తాగునీటి సమస్య వచ్చిందని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక నగిరిగుట్ట రామాలయ సమీపంలో తాగునీటి కోసం బోర్ వేస్తున్న సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన బీటెక్ రవి మాట్లాడారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలు పరిపాలన చేసినా కూడా పులివెందుల ప్రాంతంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రజల కనీస అవసరాలైన తాగునీరు సమస్య కూడా పరిష్కరించలేకపోయారంటే ఏమాత్రం పరిపాలన చేశారో ప్రజలకు అర్థమవు తోందన్నారు. కేవలం కమీషన్ల కోసం సుందరీకరణ పనులంటూ చేసి అభివృద్ధి పనులను పక్కన పెట్టారన్నారు. గత ఐదు సంవత్సరాల పరిపాలనలో వేలకోట్ల రూపాయలు పాడా నిధుల కింద ఖర్చు చేసి కూడా కనీసం పులివెందుల మున్సిపాలిటీకి తాగునీటిని అందించే సమ్మర్ స్టోరేజీ వద్ద లీకేజ్ పనులు కూడా పూర్తి చేయలేకపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐదు నెలల్లోనే లీకేజీ పనులను పూర్తి చేశామని, ఇది ప్రజా సమస్యలపై ఉన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పట్టణంలోని నగరిగుట్ట, రోటరీపురం, బాకరాపురం తదితర ప్రాంతాలలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రజల నుంచి మా నాయకులకు తెలపడంతో మా పార్టీ నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో కమిషనర్ వెంటనే జనరల్ ఫండ్ కింద బోర్ వేయించడం జరుగుతోందన్నారు. పట్టణంలోని ప్రజల కనీస అవసరాలను కల్పించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

ఐదు సంవత్సరాలు పరిపాలన చేసి తాగునీటి సమస్య తీర్చకపోగా కూటమి ప్రభుత్వంపై నిందలు మోపడానికి వైకాపా వారికి సిగ్గుండాలన్నారు. మీ కుటుంబానికి గత నాలుగు దశాబ్దాలుగా మీ వెన్నంటి ఉన్న ఈ పులివెందుల ప్రాంతానికి మీరు ఇచ్చిన బహుమతి ఇదేనా అని ప్రశ్నించారు. ఈ విషయాలను స్థానిక ప్రజలు గమనించాలని ఇప్పటికైనా మార్పు రావాలన్నారు. అభివృద్ధి పేరుతో వారు జేబులు నింపుకున్నారు తప్ప ఈ పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు అన్నారు. మా ప్రభుత్వంలో ఒకదాని తరువాత మరొకటి ప్రాధాన్యతనుబట్టి బోర్లు వేసుకుంటూ తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. నియోజకవర్గంలో జలసిరి కార్యక్రమాన్ని కొనసాగించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లగానే అందుకు సీఎం ఆ పథకాన్ని కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమన్నారు. పులివెందుల ప్రాంతానికి తాగునీరు అందించేందుకు దృఢమైన సంకల్పంతో మేము ముందుకు వెళ న్నామని అందుకు సీఎం కూడా సహకరిస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి రాష్ట్ర మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా , నల్లగారి భాస్కర్ రెడ్డి ,ఖాసిం వల్లి,సాయి తదితర నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశంస

అనంతపురం (చైతన్యరథం): రాష్ట్ర స్థాయి 68వ స్కూల్ గేమ్స్‌లో పతాకలు సాధించిన అనంతపురం క్రీడాకారులు బుధవారం ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. రైల్వే కోడూరులో జరిగిన కురాష్ రాష్ట్ర స్థాయి గేమ్స్‌లో అనంతపురం క్రీడాకారులు 30 బంగారు పతకాలు సాధించడంతో వారిని ఎమ్మెల్యే అభినందించారు.








## క్రిస్మస్ వేడుకల్లో కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి

కడప (చైతన్యరథం): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరుల ఆహ్వానం మేరకు వారి ఇళ్ల వద్ద జరుపుకున్న వేడుకల్లో కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి పాల్గొని వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. అలాగే కడప నగరం రాజారెడ్డి వీధిలో గల కృపా పరిచర్యలు ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లోను, కడప రిమ్స్ వద్ద గల టౌన్ చర్చ్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం (చైతన్యరథం): అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామానికి చెందిన వర్షిత అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం సహాయం కోసం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఆ చెక్కును ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాప తల్లిదండ్రులకు అందజేశారు.

